TIMES OF VARTHA (14-04-2025)AM_times of varha main (13-2).qxd 4/14/2025 5:17 AM Page 1


# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ సోమవారం, 14 - ఏప్రిల్ - 2025 సంపుటి : 16 సంచిక : 258 పేజీలు 09 వెల : 6/-


# అపార నష్టం

- పలుచోట్ల నేలవాలిన పంటలు
- మార్కెట్ యార్డులు, కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం
- మామిడి, మిర్చి పంటలకు నష్టం ఆందోళనలో రైతాంగం
- ఈదురుగాలులకు పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం





టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్రంలోని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, సూర్యాపేట, జనగామ జిల్లాల్లో ఆదివారం భారీ వర్షాలు కురిసాయి. అక్కడక్కడ రాళ్ళతో కూడిన వర్షం ప డింది. ఈదురుగాలులతో పలు గ్రామాల్లో విద్యు త్ సరఫరా నిలిచిపోయింది. చాలా గ్రామాల్లో పంటలకు భారీ నష్టం వాటిల్లింది. ఖమ్మం జిల్లా సత్తుపల్లిలో ఈదురుగాలులు, ఉరుములు, మె రుపులతో కూడిన వర్షం పడింది. ఈదురుగాలులతో కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం, మక్కల కుప్పలపై వేసిన పట్టాలు ఎగిరిపోయాయి. నిం డు వర్షంలో పట్టాలను కాపాడుకునేందుకు రై తులు తిప్పలు పడ్డారు. కల్లూరు మండలంలో అకాల వర్షం, భారీ ఈదురు గాలులతో వరి పంట నేలవాలింది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, కరకగూడెం మండలంలో ఆదివారం కురిసిన భారీ వర్షానికి మండల కేంద్రంలోని కొనుగోలు కేం ద్రం వద్ద కొంతమంది రైతులు ఆరబోసిన ధా న్యం తడిసిపోగా, మరికొంతమంది రైతులు పెద్దవాగు ప్రాంతంలో ఆరబోసిన మిర్చి తడిసిపోయింది. ఇంకా కొందరు రైతులు వరికోత కోయకపోవడంతో పంటలు నేలకొరిగాయి. సూర్యాపేట జిల్లా, తిర్మలగిరి, నాగారం, అర్వపల్లి మండలాల్లో గాలి, వడగండ్ల వర్షంతో బీభ త్సం.. సృష్టించింది. రైతులు ఆరుగాలం కష్టం చేసి పంటచేతికి వచ్చే సమయంలో పంట నేలరాలిపోవడంతో గోసపడుతున్నారు. ఆదివా రం సాయంత్రం జాజిరెడ్డిగూడెం, నాగారం, తి రు మలగిరి మండలాల్లో భారీ ఈదురు గాలులతో సాయంత్రం వర్షం కురిసింది. గాలి దుమారానికి మామిడికాయలు రాలి భారీ నష్టం జరిగింది. నాగారం మండలంలోని నర్సింహ్ములగూడెం రహదారిపై భారీ వృక్షం నేలకూలడంతో వాహనదారులకు రాకపోకలకు ఇబ్బందుల ఎదుర య్యాయి. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కేంద్రాలలో కోసిన ధాన్యాన్ని ఆరబెట్టుకోగా అకస్మాత్తుగా గాలిదుమారం, వడకండ్ల వాన బీభత్సంతో ధాన్యాన్ని రాశులు చేయలేక రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వరి చేను కోసే సమయానికి గాలి దుమారానికి వరి పంట మొత్తం నేల కొరిగి మూడు మండలాల్లో భారీ నష్టం జరిగిందని రైతులు వాపోతున్నారు. ములుగు జిల్లా, కన్నాయిగూడెం మండలంలో చిట్యాల, గుర్రేవుల, కన్నాయిగూడెం వివిధ గ్రామాలలో ఈదురు గాలులతో కూడిన రాళ్ల వర్షం దంచి కొట్టడంతో వరిపంట నేలమట్టమైంది. ఆరబోసిన మిర్చి కల్లాల్లో తడిసి ముద్దయ్యింది. చేతికందేలోపే పంట నేలపాలు అవ్వడంతో రైతులు ఆవేదన చెందుతున్నారు.. జనగామ జిల్లాలోని ఆయా మండలాల్లో ఆదివారం కురిసిన వడగళ్ల వానకు తీవ్రపంట నష్టం వాటిల్లింది. పలు గ్రామాల్లో ఉన్న వరిపంటతోపాటు మామిడి పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. జనగామ జిల్లాలోని రఘునాథపల్లి, లింగాల ఘనపురంమండలం శామీర్‌పేట, సిద్దెంకి, ఎల్లంల గ్రామాల్లో మునుపెన్నడూ ఎరుగని స్థాయిలో వడగళ్లు కురిశాయని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. వడగళ్ల వానకు మార్కెట్ యార్డుకు కొనుగోలు కేంద్రాలకు తరలించిన ధాన్యం తడిసిముద్దయింది.

## సిలికాన్ వాలీగా సైబరాబాద్



- రియల్ ఎస్టేట్ రంగానికి ప్రభుత్వం బాసట
- కాంగ్రెస్ పాలనలో నిర్మాణ రంగం విస్తరణ
- రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖా మంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

సైబరాబాద్ నగరం భవిష్యత్‌లో ఆసియాలోని సిలికాన్ వాలిగా రూపాంతరం చెందనుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి కెప్టెన్ ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. రోజు రోజుకు విస్తరిస్తున్న హైదరాబాద్ నగరానికి అనుగుణంగా రియల్ ఎస్టేట్ రంగం విస్తరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన ఆకాంక్షించారు. ఆదివారం సైబరాబాద్ లోని నోవాటెల్ లో జరిగిన సైబరాబాద్ బిల్డర్స్ అసోసియేషన్ తొలి వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా అండదండలు అందిస్తోందని ఆయన భరోసా ఇచ్చారు. హైదరాబాద్, సైబరాబాద్‌లతో పాటు రాష్ట్రవ్యాప్తంగా విస్తరిస్తున్న నిర్మాణ రంగానికి అనుగుణంగా ప్రభుత్వం చేయూతనందిస్తుందన్నారు. మిగతా 7లో..



వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

7లో..

## కన్నీళ్లతో వనజీవి రామయ్యకు కడసారి వీడ్కోలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

పద్మశ్రీ వనజీవి రామయ్య అంత్యక్రియలు ప్రభుత్వ లాంఛనాలతో ముగిశాయి. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో జరిగిన అంత్యక్రియల్లో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఖమ్మంజిల్లా కలెక్టర్ కె.శ్రీనివాస్ రెడ్డి, రూరల్ ఏసీపీ తిరుపతి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వనజీవి రామయ్య అంతిమ యాత్రకు పెద్ద ఎత్తున అభిమానులు తరలివచ్చారు. చివరిసారిగా వనజీవి భౌతికకాయాన్ని సందర్శించి కన్నీటి వనజీవి రామయ్య అంత్యక్రియలువీడ్కోలు పలికారు. ఖమ్మం రూరల్ మండలంలోని రెడ్డిపల్లి గ్రామానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వచ్చేసి, రామయ్య పార్థివ దేహానికి నివాళులర్పించారు. అనంతరం రామయ్య సతీమణి జానకమ్మ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వనజీవి కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున ఆదుకుంటామని, రామయ్య కోరికలు నెరవేర్చుతామని భరోసానిచ్చారు.

## భూమి రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ తప్పనిసరి



- నేటి నుంచి భూభారతి.. 3 మండలాల్లో పైలట్‌గా
- జూన్ 2 నాటికి రాష్ట్రమంతటా అమలుచేస్తాం
- వచ్చే ఎన్నికల్లో భూభారతి రెఫరెండం: పొంగులేటి

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భూభారతిని రెఫరెండంగా భావిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. భూ భారతితో భూ వివాదాల్లేని తెలంగాణ చూస్తామన్న నమ్మకాన్ని వ్యక్తంచేశారు. ఈ మేరకు సోమవారం బీఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని భూభారతి చట్టాన్ని అమల్లోకి తీసుకురావడంతోపాటు పోర్టల్‌ను ప్రారంభించను న్నారు. ఈ నేపథ్యంలో ఆదివారం సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ నిర్వహించిన మంత్రి పొంగులేటి భూభారతికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. తొలుత మూడు మండలాల్లో పైలట్ ప్రాజెక్టుగా అమలుచేయబోతున్నట్టు చెప్పారు. ఈ క్రమంలో ఎదురయ్యే సమస్యలను గుర్తించి పరిష్కరించిన తర్వాత జూన్ 2 నాటికి రాష్ట్రవ్యాప్తంగా అమలు చేయనున్నట్టు తెలిపారు. ఇక భూ రిజిస్ట్రేషన్లకు సర్వే మ్యాప్ తప్పనిసరి చేస్తామని, ఇందుకోసం కొత్తగా 6 వేల మంది ప్రైవేటు సర్వేయర్లను నియమించి శిక్షణ ఇస్తామని చెప్పారు. సర్వేకు సంబంధించిన చార్జీలు రైతులే భరించాల్సి ఉంటుందని వెల్లడించారు. ఇక భూ సమస్యల పరిష్కా ర బాధ్యతను తహసీల్దార్, ఆర్డీవో, కలెక్టర్లకు అప్పగిస్తామని, అవసరమైతే ట్రిబ్యునల్స్ కూడా ఏర్పాటుచేస్తామని తెలి పారు. భూ రికార్డులను పరిర క్షించడం, వాటిపై రిపోర్ట్ ఇచ్చే బాధ్యతను మాత్రమే గ్రామ అధికారులకు అప్పగిస్తామని చెప్పారు. రికార్డుల్లో మార్పులు చేర్పులపై వీరికి అధికారం ఉండబోదని స్పష్టంచేశారు. రికార్డు లను రాయగలిగేవారినే జీపీవోలుగా నియమిస్తామని, ధరణిలో అక్రమాలపై ఫోరెన్సిక్ ఆడిట్ నిర్వహిస్తామని తెలిపారు. మనుషులకు ఆధార్ మాదిరిగా భూమికి భూదార్‌ను తీసుకొస్తామన్నారు. మిగతా 7లో..

## రేవంత్‌ను నమ్మి తెలంగాణ ఆగం

- అసంబద్ధ హామీలతో సంక్షోభంలో ప్రజల జీవితాలు
- మోసకారి కాంగ్రెస్‌ను నమ్మితే రోల్డ్ గోల్డ్ కూడా రాదు
- మల్కాజిగిరిలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రేవంత్‌రెడ్డిలాంటి మోసపూరిత వ్యక్తిని నమ్మి తెలంగాణ రాష్ట్రం ఆగమైందని, రేవంత్‌లాంటి వారిని నమ్మితే ప్రజలకు గోల్డ్ కాదు కదా.. రోల్డ్ గోల్డ్ కూడా రాదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. రేవంత్ చెప్పిన అవాస్తవ వాగ్దానాలు, కాంగ్రెస్ ఇచ్చిన అసంబద్ధ హామీలతో ప్రజల జీవితాలు సంక్షోభంలో పడ్డాయని వాపోయారు. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా పరిధిలోని మల్కాజిగిరిలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన బీఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సభలో కేటీఆర్ మాట్లాడారు. రెండు ఢిల్లీ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ వైఖరి ఒక్కటేనని, ఆ పార్టీలకు కావాల్సింది ఢిల్లీకి మూటలు పంపేవాళ్లే తప్ప తెలంగాణ ప్రజలు కాదని విమర్శించారు. 'మన ప్రజలకు నష్టం కలిగినా సరే.. ఢిల్లీకి మూటలు పంపి సీట్లు కాపాడుకునేటోళ్లే ఆ రెండు పార్టీలకు కావాలె' అని ఎద్దేవాచేశారు. 'ఎన్నికల ముందు ప్రజలకు కాంగ్రెస్ నాయకులు మిగతా 7లో..

## నేటి నుంచి ఎస్‌సి వర్గీకరణ అమలు

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



ఎస్‌సి వర్గీకరణ అమలుకు ముహూర్తం ఖరారయ్యింది. ఏప్రిల్ 14 నుండి ఎస్‌సి వర్గీకరణ అమలులోకి రానుందని రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖామంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి ప్రకటించారు. భారత రా జ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి రోజున రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయనున్నట్లు ఆయన వెల్లడించారు. దశాబ్దాలు గా పెండింగ్‌లో ఉన్న వర్గీకరణ అంశం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అమలులోకి తెచ్చామని ఆయన తెలిపారు. ఆదివారం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో ఎస్‌సి వర్గీకరణపై వేసిన మంత్రివర్గ ఉ ప సంఘం చైర్మన్ ఎన్. ఉత్తమ్ కుమార్‌రెడ్డి అధ్యక్షతన సమావేశమై ఎస్ సి వర్గీకరణ చట్టానికి తుదిరూపం ఇచ్చినట్లు మంత్రి తెలిపారు. మంత్రివర్గ ఉపసంఘం ఆమోదించిన ఎస్‌సి వర్గీకరణ తొలి ప్రతిని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని సోమవారం ఉ దయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు సబ్ కమిటీ ఉపాధ్యక్షుడు దామోదరం రాజనరసింహ, పొన్నం ప్రభాకర్, సీతక్కతో పాటు ఎస్‌సి వర్గీకరణ ఒన్ మెన్ కమిషన్ కు అధ్యక్షత వహించిన రిటైర్డ్ న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్, ఎస్‌సి అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శ్రీదర్, న్యాయశాఖ కార్యదర్శి తిరుపతి తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. జస్టిస్ షమీమ్ మక్తర్ ఆధ్వర్యంలో కమిషన్ రూపొందించిన సిఫారసులను క్షుణ్ణంగా అధ్యయనం చేసిన మంత్రివర్గ ఉపసంఘం వర్గీకరణ చట్టాన్ని ఆమోదించినట్లు ఆయన చెప్పారు. ప్రస్తుతం ఉన్న రిజర్వేషన్లను 59 ఎస్‌సి ఉప కులాల మధ్యన ఉన్న అంతర్గత వెనుకబాటు తనాన్ని ఆధారం చేసుకుని మూడు గ్రూపులుగా విభజించినట్లు ఆయన తెలిపారు. మొదటి గ్రూప్ లో 15 ఉప కులాలు అత్యంత వెనుకబాటుతనంలో ఉండగా, ఆ 15 కులాల జనాభా 3.288 శాతంగా ఉన్నట్లు గుర్తించినట్లు ఆయన చెప్పారు. ఆ జనాభా ఆధారంగా వీరికి ఒక్క శాతం రిజర్వేషన్లు వర్తింప జేయాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. రెండవ గ్రూప్‌లో రిజర్వేషన్ల ఆధారంగా అంతంత మాత్రం లబ్ధిపొందిన ఉప కులాలు 18 ఉన్నాయని ఎస్‌సి జనాభాలో ఈ 18 కులాల జనాభా 62.74 శాతంగా ఉన్నందున వీరికి 9 శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు ఆయన తెలిపారు. ఇక మూడో గ్రూప్ లో పై రెండు గ్రూప్ లతో పోల్చి చూసినప్పుడు ఒకింత ముందున్న 26 కులాల జనాభా 33.963 ఉండగా వారికి 5 శాతం రిజర్వేషన్లు కేటాయించినట్లు ఆయన చెప్పారు.ఎస్‌సి వర్గీకరణ పై మిగతా 7లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



## అంబేద్కర్ విగ్రహానికి ప్రభుత్వం నివాళులర్పించాలి

### బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

నెక్లెస్ రోడ్డులోని 125 అడుగుల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం నివాళులర్పించాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత డిమాండ్ చేశారు. రేపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి ముందుకు వచ్చి కేబినెట్ మంత్రులతో సహా అంబేద్కర్ స్మృతి వనాన్ని సందర్శించి ఆ మహనీయునికి నివాళులర్పించాలని సూచించారు. 125 అడుగుల ఎత్తయిన అంబేద్కర్ విగ్రహాన్ని కేసీఆర్ ఏర్పాటు చేయించి ఆయన స్పూర్తిని భవిష్యత్ తరాలకు తెలియజేసే ప్రయత్నం చేశారని గుర్తు చేశారు. కేసీఆర్ పై కోపంతో విశ్వమేధావి అయిన అంబేద్కర్ ను అవమానించడం మంచిది కాదన్నారు. ప్రపంచ దేశాలు డాక్టర్ అంబేద్కర్ ను గౌరవిస్తున్నాయని, మన పరిపాలన కేంద్రమైన సెక్రటేరియట్ పక్కనే నిర్మించిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 125 అడుగుల విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వం గౌరవించకపోవడం సముచితం కాదన్నారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి ఆయన పేరుతో నిర్మించిన సెక్రటేరియట్ కేంద్రంగా పాలన సాగిస్తూ కేసీఆర్ పై అక్కసుతో అంబేద్కర్ ను గౌరవించక పోవడం మంచిది కాదని సూచించారు. గతేడాది అంబేద్కర్ జయంతికి ముఖ్యమంత్రితో పాటు ఏ ఒక్క మంత్రి కానీ 125 అడుగుల అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించలేదని గుర్తు చేశారు. కనీసం ఆ మహనీయుని విగ్రహానికి ఒక్క పూలమాల కూడా వేయలేదన్నారు. ఈసారి అలాంటి తప్పిదం జరగకుండా ముఖ్యమంత్రి చొరవ చూపాలని కోరారు. అంబేద్కర్ విగ్రహం, స్మృతి వనం గేట్లు తెరిచి ప్రజలు సందర్శించునే అవకాశం కల్పించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు

## షకీల్ ను పరామర్శించిన నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అమీర్ ను నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా పరామర్శించారు. షకీల్ ఆమెర్ మాతృ మూర్తి పరమపదించడంతో ఆదివారం వారిని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే గణేష్ బిగాల పరామర్శించారు.షకీల్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ కష్ట సమయంలో భగవంతుడు వారికి ధైర్యాన్ని ఇవ్వాలని కోరారు.

## మాజీ ఎమ్మెల్యే షకీల్ ను పరామర్శించిన ఎమ్మెల్సీ కవిత దంపతులు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

బోధన్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే షకీల్ ఆమెర్ ను భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, అనిల్ కుమార్ దంపతులు పరామర్శించారు. ఇటీవల అనారోగ్యంతో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తల్లి మరణించిన విషయం తెలిసిందే. అయితే ఆదివారం ఎమ్మెల్సీ కవిత దంపతులు వారిని పరామర్శించారు. అదేవిధంగా షకీల్ కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## పోలీస్ కమిషనర్‌కు తల్వార్ బహూకరించిన దర్శన్ సింగ్ సోఖీ



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సిక్కుల ప్రత్యేక బైసాకి పర్వదినాన్ని పురస్కరించుకొని సుభాష్ నగర్ లోని స్థానిక పాముల బస్తిలో గల ఫతేఘర్ గురుద్వారా సాహెబ్ లో గురుద్వారా కమిటీ సభ్యులు ఘనంగా కీర్తనలు భక్తి ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రత్యేక ఆహ్వానితులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రత్యేకంగా పేరుతో తయారు చేయించిన సిక్కుల పవిత్ర తల్వార్ ను ప్రతినిధి దర్శన్ సింగ్ సోఖీ కమిటీ సభ్యులతో కలిసి నిజామాబాద్ పోలీస్ కమిషనర్ సాయి చైతన్యకు బహుకరించారు.

# ఆర్చరీ అసోసియేషన్ జిల్లా కార్యవర్గం ఏకగ్రీవం

- అధ్యక్ష కార్యదర్శులుగా ఈగ సంజీవరెడ్డి, కోర్వ గంగరాజు
- నూతన కార్యవర్గాన్ని వెల్లడించిన ఎన్నికల అధికారి గంట ప్రవీణ్ కుమార్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఏకగ్రీవంగా ఎన్నికయింది. నూతన కార్యవర్గంలో ఇదివరకు అధ్యక్షునిగా వ్యవహరించిన ఈగ సంజీవరెడ్డి మరోసారి నూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అదేవిధంగా ప్రధాన కార్యదర్శిగా కోర్వ గంగరాజు తో పాటు మిగతా కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సందర్భంగా ఆదివారం జిల్లా కేంద్రంలోని సంజీవరెడ్డి నగర్ కాలనీలో జిల్లా అర్చరీ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం నిర్వహించిన అనంతరం నూతన కార్యవర్గ ఎన్నిక ప్రక్రియ చేపట్టారు. ఎన్నికల అధికారి గంట ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కి ఎన్నికలు నిర్వహించారు. సర్వసభ్య సమావేశంలో సభ్యులందరి తీర్మానం మేరకు ఈ ఎన్నిక ఏకగ్రీవంగా జరిగిందని గంట ప్రవీణ్ కుమార్ వెల్లడించారు. నూతనంగా ఎన్నుకోబడిన కమిటీ 2025-2029 నాలుగు సంవత్స రాలుగా కొనసాగుతుందని తెలిపారు. అన్ని పదవులు ఒక్కొక్క నామినేషన్ రావడంతో ఏకగ్రీవంగా ఎన్నుకోబడినట్లు వెల్లడించారు. ఈ నూతన కార్యవర్గంలో అర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా ఈగ సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎం. వి. సుబ్బారావు, కోశాధికారిగా మంథని బాలగంగాధర్, ప్రధాన కార్యదర్శిగా కే. గంగరాజు, సంయుక్త కార్యదర్శిగా ఈగ పోతన్న, సభ్యుడిగా భదవత్ గణేష్ ఎంపికైనట్లు వారికి నియామక పత్రం అందజేశారు. ఈ ఎన్నికలకు తెలంగాణ రాష్ట్ర అర్చరీ అసోసియేషన్ అబ్జర్వర్ గా పి. అరవింద్ కుమార్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ గా అంద్యాల లింగన్న, డిస్ట్రిక్ స్పోర్ట్స్ అథారిటీ అబ్జర్వర్‌గా మీసాల ప్రశాంత్ కుమార్ హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన అర్చరీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఈగ సంజీవరెడ్డి మాట్లాడుతూ.తనని జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు కృతజ్ఞతలు తెలుపుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ జిల్లా కమిటీకి అభినందనలు తెలిపారు. క్రీడలు జిల్లాలో మరింత ముందుకు తీసుకెళ్లడానికి కృషి చేస్తానని, క్రీడాకారులకు తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని అయన అన్నారు. అదేవిధంగా నూతనంగా ఎన్నుకోబడ్డ జిల్లా అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కోర్వ గంగరాజు స్వతహాగా అర్చరీ క్రీడాకారుడు, జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు శిక్షకుడిగా కూడా వ్యవరించారు. ఈ నేపథ్యంలో ఆయన ఆధ్వర్యంలో జిల్లాలో జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులను తయారు చేస్తామని తెలిపారు. రాష్ట్ర కమిటీ అబ్జర్వర్ గా వచ్చిన తెలంగాణ అర్చరీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పి. అరవింద్ కుమార్ మాట్లాడుతూ నూతనంగా ఎన్నుకోబడ్డ జిల్లా కమిటీకి అభినందనలు తెలుపుతూ ప్రశాంతంగా ఎన్నికలు జరుపుకోవడం సంతోషకరమని, జిల్లాలో క్రీడను మరింత ముందుకు తీసుకెళ్లాలని, జిల్లా కమిటీకి రాష్ట్ర కమిటీ ఎప్పుడు సహాయ సహకారాలు ఉంటాయని అయన అన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోబడ్డ ఈగ సంజీవరెడ్డి అర్చరీ అసోసియేషన్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఎథిక్స్ అండ్ డిసిప్లిన్ కమిటీ చైర్మన్ గా వ్యవహరిస్తున్నారని, అర్చరి ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉపాధ్యక్షులుగా ఉండడంతో జిల్లాలో క్రీడను ముందుకు తీసుకెళ్లడానికి సులభంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో బోర్గం సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్ రెడ్డి, గాధరి సంజీవరెడ్డి, సయ్యద్ నబీ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ను అడుగడుగున అవమానించింది కాంగ్రెస్

- జీవితాన్నే పణంగా పెట్టి బలహీన వర్గాల్లో వెలుగులు నింపిన మహనీయుడు అంబేద్కర్
- అంబేద్కర్‌ను ఈ తరం యువత ఆదర్శంగా తీసుకోవాలి



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ ను కాంగ్రెస్ పార్టీ అడుగడుగునా అవమానించిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ గావ్ చలో - బస్తీ చలో కార్యక్రమంలో భాగంగా పూలాంగ్ చౌరస్తాలో ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహశుద్ధి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ, పార్లమెంట్ సభ్యుడు అర్వింద్ ధర్మపురి, అర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు స్వేచ్ఛ, సమానత్వం కోసం బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం, నిరంతరం ఎన్నో సంఘర్షణాలు ఎదుర్కొంటూ తన జీవితాన్నే పణంగా పెట్టి బలహీన వర్గాల్లో వెలుగులు నింపిన మహనీయుడు డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగాన్ని రచించి భారత రాజ్యాంగ పితామహుడుగా, ప్రపంచం గర్వించదగ్గ నాయకుడిగా ఎదిగిన అంబేద్కర్ ను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అంబేద్కర్ ను, బడుగు బలహీన వర్గాలను పావులుగా వాడుకుంటుందని, అసలు అంబేద్కర్ ను ఓడగొట్టిందే కాంగ్రెస్ పార్టీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ పెద్దలు తమకు తాము భారతరత్నాలు ప్రకటించుకున్నారు తప్పితే తన జీవితాన్నే ఈ దేశానికి అంకితం చేసిన అంబేద్కర్ కు భారతరత్న ఇవ్వకపోగా అడుగడుగున అవమానించారని మండిపడ్డారు. బిజెపి పార్టీ చొరవతోనే అంబేద్కర్ కు భారతరత్న లభించిందని, అంతే కాకుండా అంబేద్కర్ పుట్టుక నుంచి మరణం వరకు వారు జీవించిన ఐదు ప్రదేశాలను పంచ తీర్థాల పేరుతో టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తున్న ఘనత బిజెపిది అన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగారెడ్డి, బిజెపి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మాజీ కార్పొరేటర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారానికి వ్యతిరేకంగా పోరాడాలి

### పి డి ఎస్ యూ నాయకుడు, సీనియర్ న్యాయవాది పరుచూరి శ్రీధర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

విద్యా వ్యాపారానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడాలని పూర్వ పి డి ఎస్ యూ నాయకులు సీనియర్ న్యాయవాది పరుచూరి శ్రీధర్ విద్యార్థులకు పిలుపునిచ్చారు. నిజామాబాద్ నగరంలో ప్రగతిశీల విద్యార్థి సంఘం నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పి డి ఎస్ యూ ముఖ్య కార్యకర్తల సమావేశం నీలం రామచంద్రయ్య భవన్ లో జరిగింది. ఈ సందర్భంగా పరుచూరి శ్రీధర్ మాట్లాడుతూ విదేశాలలో విద్యను ప్రభుత్వాలు ఉచితంగా అందిస్తుంటే మనదేశంలో మాత్రం విద్య వ్యాపారమైందని అన్నారు.విద్యాభివృద్ధికి కొఠారి కమిషన్ కేంద్ర బడ్జెట్లో 10% శాతం నిధులు రాష్ట్ర బడ్జెట్లో 30% నిధులు కేటాయించాలని సూచిస్తే కేంద్రంలో 2% శాతం రాష్ట్రంలో 7% శాతానికి మించి కేటాయించటం లేదని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా కార్పొరేటీకరణ, ప్రైవేటీకరణ, కాషాయీకరణను ప్రోత్సహించడం దుర్మార్గం అని అన్నారు. ఉన్నత వర్గాలు అధిక డబ్బులిచ్చి ఉన్నత విద్యను కొనుక్కుంటున్నారని పేద విద్యార్థులు ఉన్నత విద్య అందని ద్రాక్షగా మారిందని చెప్పారు. విద్యార్థులు మొబైల్, అశ్లీలత,మత్తు మారకద్రవ్యాలతో బానిసలు కాకుండా సమాజాన్ని అర్థం చేసుకొని పాలకుల అనుసరిస్తున్న విధానాలను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. రాజకీయాలకు మన జీవితాలు ముడిపడి ఉన్నాయని, ప్రతి సమస్యను నిర్దిష్టంగా పరిశీలన చేయడం నేర్చుకోవాలని అన్నారు. మరో వక్త మాజీ పి డి ఎస్ యూ నాయకులు జి. రమేష్ మాట్లాడుతూ జిల్లాలో పి డి ఎస్ యూ అనేక పోరాటాలు చేసి విజయాలు సాధించిందని అందులో ముఖ్యంగా జిల్లాలో సంక్షేమ హాస్టల్స్ ఏర్పాటు, ఖలీల్వాడి స్కూల్ గ్రౌండ్ రక్షణ కోసం, మెడికల్ కళాశాల ఏర్పాటు, తెలంగాణ యూనివర్సిటీ, గిరిరాజ్ కాలేజ్ లో పీజీ సెంటర్ ఏర్పాటు కోసం ఉద్యమం చేసి విజయం సాధించిందని, జిల్లాలో ఇంజనీరింగ్ కళాశాల మహిళా డిగ్రీ కళాశాల ఇండోర్ స్టేడియం కోసం పి డి ఎస్ యూ విద్యార్థి సంఘం పోరాడాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆర్. గౌతం కుమార్, జన్నారపు రాజేశ్వర్, జిల్లా సహాయ కార్యదర్శులు ప్రిన్స్, దేవిక జిల్లా నాయకులు మనోజ్, నిఖిల్, ఆకాష్, ముఖ్య కార్యకర్తలు రాహుల్, సాయి కిరణ్, నాందేవ్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## యోగ ఇన్స్ట్రక్టర్లకు కనీస వేతనాలు అమలు చేయాలి

### ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య డిమాండ్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో పనిచేస్తున్న యోగ శిక్షకులకు పని భద్రత కల్పించి రూ.26 వేల వేతనం అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ నిజామాబాద్ జిల్లా కార్యాలయంలో యోగా ఇన్స్ట్రక్టర్ల సమావేశం పురుషోత్తం అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి వై. ఓమయ్య మాట్లాడుతూ ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో పనిచేస్తున్న యోగ శిక్షకులకు పని భద్రత కల్పించి 26 వేల రూపాయల వేతనం అమలు చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో గత రెండు సంవత్సరాలుగా ప్రజలకు మంచి ఆరోగ్యాన్ని అందించడం కోసం కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో యోగా ఇన్స్ట్రక్టర్లను నియామకం చేశారని, కానీ వారికి ప్రభుత్వం ప్రతినెల వేతనాలు చెల్లించకుండా, చట్టప్రకారం వేతనాలు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. సమస్యల పరిష్కారానికి యోగ ఇన్స్ట్రక్టర్ లందరూ ఐక్యం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షుడు టి. చక్రపాణి, నాయకులు ప్రవీణ్, శ్రీనివాస్, విజయేందర్, స్వాతి, నమ్రత, యోగ ఇన్స్ట్రక్టర్లు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
14-04-2025
3

# 27 న చలో వరంగల్‌ను భారీగా తరలివెళ్లాలి..

## సుమారు 6 వేల మంది తరలించే దిశగా కృషి

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బీ అర్ ఎస్ పార్టీ ఏర్పాటు అయి 25 వసంతాలు కావస్తున్నా నేపత్యంలో బీ అర్ ఎస్ పార్టీ అధినేత, బీ ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి అర్ అదేశానుసారాం ఈ నెల 27 న వరంగల్ లోని ఎలక తుర్తి లో లక్షలాది మంది తో నిర్వహించే రజతోత్సవ కార్యక్రమం కు బాన్సువాడ నియోజక వర్గం నుండి బీ అర్ ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలిరావాలని బీ అర్ ఎస్ పార్టీ నియోజకవర్గ నాయకుడు, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ షేక్ జుభేర్ సూచించారు. అదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చి 16 నెలలు గడుస్తున్నా, ఎన్నికల్లో ఇచ్చిన ఆర్ గ్యారంటీలు, 420 హామీలను నెరవేర్చలేదని, గతం లో మాజీ ముఖ్యమంత్రి కే సీ అర్ హయం లో రైతులను రాజులను చేస్తే, ఈ ప్రభుత్వం రేవంత్ రెడ్డి రైతులను ద్రోహులను చేస్తున్నారని ఆరోపించారు. రైతుల కష్టాలను చూసిన కె సీ అర్ 24గంటల ఉచిత కరంటు, కాళేశ్వరం ప్రాజెక్ట్ ద్వారా సాగునీటి ని అందించారని, రైతుల కు పంట పెట్టుబడి సాయం అందించిన ఘనత అన్నారు.కానీ ప్రస్తుత సీ ఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గాలికి వదిలేశారని దుయ్యబట్టారు.కాంగ్రెస్ సర్కారు రైతు సంక్షేమాన్ని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రుణమాఫీ చేయలేదని, కౌలు రైతులకు , ఉపాది హామీ కూలీలకు ప్రతి ఏటా 12 వేలు ఇస్తామని చెప్పి ,ఇప్పటికి వారిని పట్టించుకోకపోవడం విడ్డురం అని అన్నారు. బీ అర్ ఎస్ పార్టీ ది కేవలం అధికారం పోయిందని, ప్రజా గుండెల్లో అభిమానము పోలేదని అన్నారు. వరంగల్ సభకు పెద్దమొత్తం లో తరలించేలా ప్రతి ఒక్కరు కృషిచేయాలని చెప్పారు..ఎంతో మంది బీ అర్ ఎస్ పార్టీ హయం లో ఎంపిటిసి లు, సర్పంచులు, ఇతరాత్ర పదవులు చేపట్టి, ప్రస్తుతం మౌనంగా ఉన్నవారందరు ధైర్యంగా ముందుకు రావాలని పార్టీ చేపట్టే కార్యక్రమం లో పాలుపంచుకోవాలని సూచించారు. ఈ నెల 15 న బాన్సువాడ లో ని భారత్ గార్డెన్ లో నిర్వహించే బీ అర్ ఎస్ పార్టీ కార్యకర్తల సన్నాహక సమావేశానికి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత, నిజామాబాదు రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ లు హాజరవుతారని తెలిపారు. వరంగల్ సభ కు సుమారు 6 వేల మందిని తరలించేలా దిశ నిర్దేశించనున్నారు. రైతుల బోనస్ డబ్బులుబోకస్ వాళ్ళు తీసుకుంటే ఎమ్మెల్యే మాట్లాడరే.. బాన్సువాడ నియోజకవర్గం లోని కోటగిరి మండలం



ఆరుగాలం శ్రమించి రైతులు పంటలు పండించి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను విక్రహిస్తే, బోకస్ పేరులతో రైతుల బోనస్ డబ్బులను కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు కాజేసిన స్థానిక రాష్ట్ర వ్యవసాయ సలహాదారుడు పోచారాం మౌనంగా ఉండడం వెనుక అంతర్యం ఏంటని జుభేర్ ప్రశ్నించారు. వెంటనే రైతుల బోనస్ డబ్బులను తీసుకున్న వారిని పట్టి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ,త్వరలోనే బీ అర్ ఎస్ పార్టీ పేర్లు బయటపెట్టి ఉద్యమిస్తామని హెచ్చరించారు. కల్తీకల్లు బారిన పడి వందమంది అసిపత్రిలో చేరిన కనీసం ఎమ్మెల్యే పోచారం ఆబ్కారీ శాఖ అధికారులపై చర్యలు ఏవని జుభేర్ ప్రశ్నించారు. కేవలం గౌడన్నలను కొంతమందిని కక్ష పూరిత రాజకీయాలు చేయడం తప్ప, అసలు ఆబ్కారీ శాఖ అధికారులపై చర్యలు శూన్యం అని ఆయన హెద్దేవ చేశారు. వెంటనే కల్తీ కల్లు జరుగుతున్న పట్టించుకోని అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అంతే కాకుండా ముఖ్యంగా గౌడన్నలు ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడడం సబబు కాదని, ప్రకృతిలో సహజంగా వచ్చే స్వచ్ఛమైన కల్లు ను ప్రజలకు అమ్మలని, కానీ కృత్రిమంగా తయారు చేసే కల్లు అమ్మవద్దని ఆయన హితవు పలికారు. ఈ కార్యక్రమం లో మోచి గణేష్, సాయిబాబా, రమేష్ యాదవ్, శివసూరి.అప్రోజ్, టేకుల్లా సాయిలు,కూర్మ గంగారం, సంజయ్ యాదవ్, రజాక్, గోపాల్, సంజీవ్, మహేష్, తదితరులు ఉన్నారు

# పెంచిన వంట గ్యాస్, పెట్రోల్, డీజిల్, ధరలు వెంటనే తగ్గించాలి : సిపిఎం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వంట గ్యాస్. సిలిండర్ పై 50 రూపాయల పెంచడం దారుణం అని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు సురేష్ గొండ విమర్శించారు. దీని వల్ల ఉజ్వల పథకం లబ్ధిదారులు సాధారణ వినియోగ దారులతో పాటు మహాలక్ష్మి పథకం అమలు చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వంపై కూడా పెద్ద భారం పడుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ ప్రభుత్వం పెంచిన సిలిండర్ ధరలు ఉపసంహరించుకునే విధంగా కేంద్రంపై రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడి తేవాలని సురేష్ గొండ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నిత్యవసర సరుకుల ధరలపై నియంత్రణ చేస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం అన్ని రకాల. సరుకులు. వస్తువుల ధరలను విపరీతంగా పెంచిందని విమర్శించారు. అధికారంలో వచ్చినప్పటి నుండి గ్యాస్ సిలిండర్ ధర. పెట్రోల్ డీజిల్ ధరలు. విపరీతంగా పెంచినది అని అన్నారు. 2014 బిజెపి అధికారంలోకి రాకముందు గ్యాస్ సిలిండర్ ధర 450 రూపాయలు ఉండేదని ఇప్పుడు బిజెపి వచ్చిన తర్వాత వేయి రూపాయల కి గ్యాస్ సిలిండర్ ధర పెంచడం చాలా దారుణమైన విషయం అని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం. గ్యాస్ సిలిండర్. పెట్రోల్. డీజిల్. ధరలతో పాటు. నిత్యవసర సరుకుల ధరలు తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. లేకుంటే ప్రజలు పెద్ద ఎత్తున మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగ పోరాటాలు చేయవలసిన అవసరం వస్తుందని సురేష్ గొండ. కేంద్ర ప్రభుత్వానికిహెచ్చరించారు.

# అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లు ఆవిష్కరించిన పోలీస్ కమిషనర్



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ జిల్లా అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న అగ్నిమాపక వారోత్సవాల పోస్టర్లను నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య చేతులమీదుగా ఆవిష్కరించారు. అగ్నిమాపక శాఖ నిజామాబాద్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ పి. నర్సింగ్ రావు ఆధ్వర్యంలో పోలీస్ కమిషనర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈనెల 14 నుంచి 22 వరకు నిర్వహించే అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించిన ప్రణాళికను ఆయన సీపీకి వివరించారు. ఈ కార్యక్రమంలో ఫైర్ స్టేషన్ సూపరింటెండెంట్ నవాజ్ ఖాన్, సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహం వద్ద మూడు సింహాలతో గద్దెనిర్మానం

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:



మద్దెలచెరువు గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా గ్రామంలో ఉన్న అంబేద్కర్ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ ప్రోగ్రాం చేయడానికి మద్దెలచెరువు అంబేద్కర్ సంఘం మూడు సింహాలతో గద్దెను మెట్పల్లి నుంచి తెప్పించుకొని ఏర్పాటు చేశారని మద్దెల చెరువు గ్రామ వాసి కామారెడ్డి అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గైని రవి తెలిపారు.

# లబ్ధిదారులకు డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని నసురుల్లాబాద్ మండలానికి చెందిన డబుల్ బెడ్ రూం ఇళ్ళ నిర్మాణ బిల్లు చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి నసురుల్లాబాద్ మంలానికి చెందిన నలుగురికి ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధి దారులకు పంపిణీ చేసిన పోచారం.బాన్సువాడ పట్టణంలోని తన నివాసం వద్ద నస్రుల్లాబాద్ లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేసిన పోచారం.నసురుల్లాబాద్ స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు,అధికారులు,లబ్ధిదారులు.ఈ పంపిణీ కార్యక్రమాలలో పాల్గొన్నారు.

# నేడు చిన్న పోతంగల్‌లో కుస్తీ పోటీలు

టైమ్స్ ఆఫ్ వార్త- గాంధారి



గాంధారి మండలంలోని చిన్న పోతంగల్ గ్రామంలో నేడు కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు ప్రతి సంవత్సరం మాదిరిగానే హనుమాన్ జయంతి తర్వాత మూడు రోజులకు ప్రతి సంవత్సరం నిర్వహించి నట్టుగానే కుస్తీ పోటీలు నిర్వహిస్తున్నట్లు గ్రామవృద్ధి కమిటీ సభ్యులు తెలిపారు మల్లయోధులు అధిక సంఖ్యలో పాల్గొని చిన్న పోతంగల్ గ్రామంలో నిర్వహించే కుస్తీపోటీల ను విజయవంతం చేయాలని గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు కోరారు.

# యువ వికాసం దరఖాస్తుదారులకు సెలవుల గండం





## చేతిలో పత్రాలు అంధక దరఖాస్తుదారుల ఆందోళన


## గడువు పొడిగించాలని దరఖాస్తుదారుల ప్రతిపాదన

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువ వికాస్ యోజన కోసం దరఖాస్తు చేసుకునే వారికి సెలవుల గండం ఎదురయింది. అర్హులైన వారు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాల్సిన గడువు సమీపిస్తున్న క్రమంలోనే సెలవుల గండంతో పాటు నెట్వర్క్ సర్వర్ బిజీ కావడంతో దరఖాస్తుదారులు సందిగ్ధంలో పడ్డారు. ఒకవైపు సర్వర్ బిజీ ఉండగా తోడుదోస్తులాగా మూడు రోజులు సెలవు వచ్చాయి. కుల ధ్రువీకరణ పత్రం, ఆదాయం దృవీకరణ పత్రం సమయానికి చేతి అందక దరఖాస్తుదారులు ఆందోళన చెందుతున్నారు. ఈసారైనా తమకు ప్రభుత్వం పరంగా లోన్ అందుతుందని ఆశతో దరఖాస్తుదారులు ఈ మూడు రోజులు వచ్చిన సెలవు దినాలను దృష్టిలో పెట్టుకొని తక్షణమే ప్రభుత్వం గడువు పెంచెల నిర్ణయం తీసుకోవాలని దరఖాస్తుదారులు కోరుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల యువతీ, యువకుల స్వయం ఉపాధి కోసం ప్రతిష్టాత్మ కంగా చేపట్టిన రాజీవ్ యువ వికాస్ యోజన పథకానికి భారీగా స్పందన లభించింది. నిరుద్యోగ యువతీ యువకులు 50 వేల నుంచి నాలుగు లక్షల వరకు స్వయం ఉపాధి నిమిత్తం దరఖాస్తులు ఆహ్వానించగా రాష్ట్రవ్యాప్తంగా అపూర్వ స్పందన వచ్చింది. స్పందనను చూసి, యువతను ప్రోత్సహించాలని ప్రభుత్వం గడువును ఏప్రిల్ 14కు పెంచుతూ నిర్ణయం తీసుకున్న విషయం తెలిసిందే. ఈ విషయం కొంత మేరకు లాభం చేకూరినప్పటికీ మీసేవ ద్వారా కుల ధ్రువీకరణ సర్టిఫికెట్ ( క్యాస్ట్ ), ఆదాయ ధ్రువీకరణ ( ఇన్కమ్ సర్టిఫికెట్ ) అడగడంతో యువతీ యువకులు మీ సేవ కేంద్రాల చుట్టూ తిరిగి నాన తంటాలు పడి ఎలాగోలా దరఖాస్తు చేసుకున్నప్పటికి కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం ఎం అర్ ఓ ఆఫీస్, అధికారుల చుట్టూ తిరిగినా పని కావడం లేదు. సర్వర్ డౌన్, నెట్వర్క్ సమస్య తలెత్తడంతో రోజుకు ఐదు, పది, పదిహేను కంటే ఎక్కువ సర్టిఫికెట్లు వెరిఫికేషన్ చేయలేకపోతున్నట్లు తెలుస్తుంది. కొన్ని చోట్ల ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారుడికి రేషన్ కార్డు ఉంటే ఆదాయ ధ్రువీకరణ పత్రం అవసరం లేదని చెబుతున్నారు. అయినప్పటికీ ఒక్కో మండలంలో వందల సంఖ్యలో కుల ధ్రువీకరణ దరఖాస్తులు రాగ నెట్వర్క్ సమస్యతో చేయలేకపోతున్నామని సంబంధిత అధికారులు తెలపడం విశేషం. మీ సేవ కేంద్రాలలో సైతం సర్వర్ డౌన్ సమస్య తలెత్తడంతో దరఖాస్తుదారులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. దీంతో పాటు పదవ తరగతి పరీక్షలు ముగియడంతో పాలిటెక్నిక్ , ఇంటర్ కోసం విద్యార్థిని విద్యార్థులు కుల, ఆదాయ సర్టిఫికెట్లు దరఖాస్తు చేసుకోవడంతో దరఖాస్తులు పెరుగుతున్నాయి. ఒకవైపు ఉన్నత విద్య అభ్యసించడానికి విద్యార్థులు, మరోవైపు జీవనోపాధి కోసం లోన్ అప్లై చేసుకోవడానికి యువత పడుతున్న బాధ, ఇలాంటి పరిస్థితి ఉంటే శనివారం హనుమాన్ జయంతి, ఆదివారం సెలవు, సోమవారం అంబేద్కర్ జయంతి రావడంతో దరఖాస్తుదారులకు ఆన్లైన్ ద్వారా, గాని నేరుగా గాని దరఖాస్తు చేసుకోవడం ఇబ్బందిగా మారిందని దరఖాస్తు దారుల ఆందోళన గుండెల్లో గుబులు రేపుతోంది. ఒకపక్క కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు రాకపోవడంతో నిరాశతో ఉన్న యువతీ యువకులకు పండగలు, సెలవులు రావడం కొంతమేరకు దరఖాస్తులు చేసుకునేందుకు ఇబ్బందులు తలెత్తే అవకాశాలు లేకపోలేదు. ఈ విషయాలను దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం మరొకసారి పండగ దినాలను దృష్టిలో పెట్టుకొని మరికొన్ని రోజుల (ఏప్రిల్ 20) వరకు దరఖాస్తులు తీసుకునేలా గడువును పెంచి వెసులుబాటు కల్పించాలని జిల్లాలోని యువకులు కోరుతున్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో తాహసీల్దార్లు సైతం నెట్వర్కు సమస్య తోపాటు గత కొన్ని రోజుల క్రితం జిల్లాలో వడగాలుల, వర్షాల వల్ల కరెంట్ సమస్య ఉండడం వల్ల ఆన్లైన్ సైట్ రావడంలేదని, మా దగ్గరికి వచ్చిన మరోక్షణమే దరఖాస్తులను వెంటవెంటనే సర్టిఫికెట్లు జారీ చేస్తున్నామని మండల స్థాయిలోని ఎమ్మార్వోలు చెబుతున్నారు. దరఖాస్తుదారుల ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఆదివారం సెలవు దినం రోజు కూడా ఎంఆర్ఓ కార్యాలయంలోని అందరు సిబ్బంది పనిచేస్తున్నామని, దరఖాస్తు చేసుకున్న వారి వివరాలు పరిశీలించి సర్టిఫికెట్లు వచ్చేలా చూస్తామని చెబుతున్న పరిస్థితి నెలకొంది. కానీ రాజీవ్ యువ వికాస్ కోసం దరఖాస్తు చేసుకునే యువతి యువకులు మాత్రం ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు పత్రాలు చేతిలో అందకపోవడంతో దరఖాస్తు చేసుకుంటామా లేదా అని సందిగ్ధంలో పడ్డారు. జిల్లాలో దరఖాస్తుదారులు ఇలాంటి సమస్యలను ఎదుర్కొంటున్న విషయంపై జిల్లా కలెక్టర్, జిల్లా మంత్రి తోపాటు సంబంధించిన జిల్లా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులు దృష్టి సారించి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకంగా తక్షణమే సమగ్ర సమాచారం అందించి లోన్లకు సంబంధించిన దరఖాస్తు స్వీకరణ గడువును పెంచేలా చర్యలు చేపట్టాలని జిల్లాలోని దరఖాస్తుదారులు కోరుతున్నారు. ఇక రాష్ట్ర ప్రభుత్వం ఆలోచించి జరుగును పెంచుతారా లేదా అన్నది వేచి చూడాలి.ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తాం... జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రమేష్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిల్లా షెడ్యూల్ కులాల సంక్షేమ శాఖ ఎలాంటి ఆదేశాలు జారీ చేస్తే వాటిని తూచా తప్పకుండా పాటిస్తాం. జిల్లాలోని యువతీ, యువకులు ఈనెల 14వ తేదీ చివరి రోజు ఉన్నందున తక్షణమే లోను పొందేందుకు దరఖాస్తు చేసుకోవాలి.సెలవు దినాల్లో సైతం విధులు నిర్వహిస్తున్నాం... ప్రాజెక్ట్ డైరెక్టర్ రమేష్ నగరంలోని అన్ని డివిజన్ లలో ఉన్న పేద ప్రజల కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాజీవ్ యువత వికాస్ దరఖాస్తుదారుల పత్రాలను సెలవు రోజులను కూడా లెక్కచేయకుండా ప్రభుత్వం సలహాల సూచనల మేరకు పత్రాలను స్వీకరిస్తున్నాం.

# అన్ని వర్గాలకు ఆదర్శప్రాయుడు నారపోగు వెంకటేశ్వర్లు

## మాజీ ఎంపీపీకి నివాళులర్పించిన పెద్దలు



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

మండలంలో అన్ని వర్గాలకు ఆదర్శప్రాయుడుగా నిలిచి ప్రజల మండల మనల్ని పొందిన వ్యక్తి మన మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు అని గ్రామ పెద్దలు అక్కిరెడ్డి రాఘవరెడ్డి తెలిపారు.ఆదివారం వందనం గ్రామంలో మాజీ ఎంపీపీ నారపోగు వెంకటేశ్వర్లు స్మారక స్థూపం వద్ద ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారపోగు బ్రతికినంతకాలం ప్రజలతో మమేకమై మండల స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఎదిగి గొప్ప గుర్తింపు తెచ్చుకున్న వ్యక్తిగా మనందరికీ తెలుసు, అలాంటి వ్యక్తి మన మధ్యన లేకపోవడం చాలా బాధాకరమని. నారపోగు వెంకటేశ్వర్లు లాంటి వ్యక్తిని గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. అలాంటి వ్యక్తిని ఆదర్శంగా తీసుకొని గ్రామంలో ప్రజలందరితో కలిసి మంచి ఆలోచన విధానాలతో ముందుకు నడవాలని ఆయన తెలిపారు.కార్యక్రమంలో వందనం గ్రామ పెద్దలు సుంకు నాగిరెడ్డి, అప్పి రెడ్డి హరీష్, లింగయ్య, సూర్యదేవర పర్వత లింగ.చారి, షేక్ పాషా, షేక్ బడే సాహెబ్, నరపోగు రాజేష్, నారపు వాసు, కోరిపల్లి శ్రీను, తోపాటుగా నరపోగు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వనజీవికి నివాళులర్పిస్తున్న తేలు కుంట్ల



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

పద్మశ్రీ అవార్డు గ్రహీత కోటి మొక్కలు నాటిన హరిత పితామహుడు వనజీవి రామయ్య పార్థివ దేహాన్ని ఆయన స్వగ్రామమైన రెడ్డి పెల్లి గ్రామంలో సందర్శించి ఆయనకి నివాళులర్పిస్తున్న చింతకాని మండల టిడిపి ఉపాధ్యక్షులు తేలు కుంట్ల శ్రీనివాసరావు.

# నేడు జగద్గురు నరేంద్ర ఆచార్య మహారాజ్ సిద్ధపాదుకలు ఆగమన

టైమ్స్ ఆఫ్ వార్త గాంధారి

అనంత శ్రీ విభూషిత జగద్గురు రామానందాచార్య శ్రీ స్వామి నరేంద్ర చార్య మహారాజ్ సంస్థాన్ ముఖ్య పీఠము నానిజ్ ధామ్ (మహారాష్ట్ర) మండలంలోని తెలంగాణ ఉపపీఠము అంతర్గతంగా గల కామారెడ్డి జిల్లా సేవా సమితి ఆధ్వర్యంలో నేడుజి గాంధారి మండల కేంద్రంలో జగద్గురు నరేంద్ర ఆచార్య మహారాజ్ సిద్ధపాదుకలు ఆగమన సందర్భంగా"పాదుకా దర్శన కార్యక్రమము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలోహాజిల్లాలోని అన్ని మండలాలు కార్యకర్తలు భక్తులు పాల్గొంటారు. ఈ పాదుకా దర్శన కార్యక్రమం ఉదయం 9 గంటలకు గాంధారి మండల కేంద్రంలో శోభాయాత్రతో ప్రారంభం అవుతుంది. తద్వారా మండల కేంద్రంలోని హరాలే ఫంక్షన్ హాల్లో భక్తులందరూ ఈ పాదుకా దర్శన కార్యక్రమంలో ఉదయం నుండి సాయంత్రం వరకు వివిధ ప్రవచనాలు మరియు స్వామీజీ గారి సందేశాలు ఆ తర్వాత స్వామీజీ గారి సిద్ధపాదుకల దర్శనము ఏర్పాటు చేయడం జరిగింది. కావున భక్తులందరికీ తెలియజేస్తూ ఈ యొక్క పాదుకా దర్శన కార్యక్రమంలో ఎక్కువ సంఖ్యలో భక్తులు పాల్గొని దర్శన ప్రాప్తి చేసుకోగలరని కామారెడ్డి జిల్లా సేవాసమితి సభ్యులు కోరారు.

TIMES OF VARTHA (14-04-2025)AM_times of varha main (13-2).qxd 4/14/2025 5:17 AM Page 4

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# రిటైర్డ్ పోలీసు అధికారులు సమస్యలతో సతమతం అవుతున్నారు

**రిటైర్డ్ డిఎస్పి బీ. మనోహర్**

టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్




రాష్ట్రంలో విశేష సేవలందించి పదవి విరమణ పొందిన పోలీసు అధికారులు అనేక సమస్యలతో సతమతం అవుతున్నారని తెలంగాణ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ స్టేట్ చీఫ్ లీగల్ అడ్వైజర్, రిటైర్డ్ డి.ఎస్.పి బి. మనోహర్ ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్లాలని, ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం నిజామాబాద్ నగరంలోని ప్రెస్ క్లబ్ లో తెలంగాణ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి రాష్ట్ర చీఫ్ లీగల్ అడ్వైజర్ బి. మనోహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం జరిగిన సమావేశంలో రిటైర్డ్ పోలీస్ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ఆరోగ్య భద్రత, పెన్షన్ పెంపు, పిఆర్సి అమలు కాక పోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు సభ్యులు సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని తీర్మానించారు. అనంతరం నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. అసోసియేషన్ రాష్ట్ర చీఫ్ లీగల్ అడ్వైజర్, ప్రముఖ న్యాయవాది, రిటైర్డ్ డిఎస్పి బి. మనోహర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించారు. అనంతరం ఎన్నికలు నిర్వహించగా ఒక్కో పదవికి ఒక్కరు మాత్రమే నామినేషన్ దాఖలు చేశారు. ఈ మేరకు నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. తెలంగాణ రిటైర్డ్ పోలీస్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా కమిటీ నూతన అధ్యక్షునిగా రిటైర్డ్ సీఐ ఎం. నాగేందర్, గౌరవ అధ్యక్షులుగా సుదర్శన్ రాజ్, కిషన్, శివాజీ, మక్సూద్, ఉపాధ్యక్షులుగా జగన్నాథం, అమీదుద్దీన్, నయీమ్, ప్రధాన కార్యదర్శిగా లింగన్న, కోశాధికారిగా టి. నారాయణతో పాటు పూర్తిస్థాయి కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఈ సందర్భంగా రిటైర్డ్ డిఎస్పి బి. మనోహర్ నూతన కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు. రిటైర్డ్ పోలీస్ అధికారులు తమ సర్వీసులో ఎదుర్కొన్న అనేక సమస్యలను గుర్తు చేశారు. అనేక సవాళ్లను అధిగమించి శాంతి భద్రతల పరిరక్షణకు పాటు పడ్డారని అన్నారు. పోలీసు రిటైర్డ్ అధికారుల సమస్యలను ప్రభుత్వం సానుకూల దృక్పథంతో చూస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. త్వరలోనే నూతన కమిటీ, రాష్ట్ర కమిటీ సమన్వయంతో సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్దామని ఆయన చెప్పారు.

## ఎండ వేడిమికి చిన్నారుల జలకాలాట..



టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి

ఎండలు దంచి కొడుతున్న తరుణంలో ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందడమే కాకుండా ఈత నేర్చుకునేందుకు చిన్నారులు నీటి వనరులను ఆశ్రయిస్తున్నారు.ఎడపల్లి మండలంలోని బాపూనగర్ గ్రామంలో మధ్యాహం ప్రధాన రహదారి ప్రక్కన గల నీటి తొట్టి నీటిలో చిన్నారులు ఈత కొడుతూ సేదతీరుతున్న దృశ్యమిది.ఎండ వేడిమి నుంచి ఉపశమనం పొందేందుకు చిన్నారులు మధ్యాహ్నం సమయంలో ఇలా నీటి తొట్టిని ఆశ్రయిస్తున్నారు.

## అపూర్వ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త – సదాశివనగర్

కామారెడ్డి జిల్లా కేంద్రంలో ని మాతృశ్రీ జూనియర్ కళాశాలకు చెందిన 1998–2000 బ్యాచ్ కీ చెందిన (సీఈసీ )పూర్వ విద్యార్థులు ఆదివారం సదశివనగర్ మండలంలో ని పద్మాజీవాడి గ్రామంలో వ్యవసాయ క్షేత్రంలో 25 సంవత్సరాల తరువాత ఒకే వేదికపై కలుసు కున్నారు.ఈ సందర్భంగా కళాశాలోని మధుర జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు.అనంతరం కళాశాలలో విద్యా బోధనలు చేసిన అధ్యాపకులు రాజాగంభీర్రావు,గోపాల్ రెడ్డి,లింగారెడ్డి, కృష్ణ, కృష్ణ ప్రసాద్ కు శాలువాలు కప్పి, మెమోటో లతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కృష్ణ రెడ్డి, శ్రీధర్ రెడ్డి,సంతోష్,రాజేందర్,శ్రీకాంత్,మోహన్,గంగాధర్,సురేందర్,సుకుమార్, నరేష్తది ఉన్నారు.

## ఘనంగా పేట్ సంగంలో కుస్తీ పోటీలు, జాతర

టైమ్స్ ఆఫ్ వార్త గాంధారి



గాంధారి మండలంలోని పేట్ సంగం గ్రామంలో ఆదివారం రోజు ఘనంగా కుస్తీ పోటీలు మరియు జాతర నిర్వహించారు. ఈ కుస్తీ పోటీలకు మహారాష్ట్ర, కర్ణాటక వివిధ గ్రామాల ప్రజల మల్ల యోధులు తరలివచ్చారు. విజేత అయినటువంటి మహారాష్ట్రవాసి ఇద్దరికి ఐదు తులాలు వెండి కడియం మరియు మూడు తులాల వెండి కడియం ఇచ్చినట్లు ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తరుణ్ పటేల్, శ్రీనివాస్, సంగయ్య, గంగాధర్, మాణిక్ రావు, గబ్బర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఆపరేషన్ చబుత్రా

**18 వాహనాలు సీజ్, త్రిబుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు**

**నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన వారిపై చట్టరీత్యా చర్యలు**



టైమ్స్ ఆఫ్ వార్త – నిజామాబాద్ క్రైమ్

నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి. సాయి చైతన్య సర్ ఆదేశాల మేరకు చంద్రశేఖర్ రోడ్ , చంద్రశేఖర్ కాలనీ, గౌతమ్ నగర్ రైతు బజార్ చౌరస్తా ఏరియాలో ఆపరేషన్ చబుత్ర నిర్వహించారు. ఈ ఆపరేషన్ లో భాగంగా 18 వాహనాలు ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా ట్రిపుల్ రైడింగ్, మైనర్ డ్రైవింగ్, డ్రంకెన్ డ్రైవింగ్ 4 గురు చేస్తూ బండ్లు నడిపే వాహనాలను సీజ్ చేశారు. అదేవిధంగా ఓపెన్ డ్రింకింగ్ లో ముగ్గురిపై కేస్ నమోదు చేశారు. మైనర్ డ్రైవింగ్ చేసినవారి తల్లిదండ్రులను పిలిచి వారికీ కౌన్సిలింగ్ నిర్వహించారు. ఈ 18 వాహనాలను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఇకనుంచి ఎవరైనా రాత్రి 10:30 గంటల తర్వాత షాప్ ఓపెన్ చేసిన, ఎటువంటి డాక్యుమెంట్లు లేకుండా వెహికల్స్ రోడ్డు పైన తిరిగినా, అర్ధరాత్రి సమయంలో ఎవరైనా వ్యక్తులు రోడ్ల పైన లేకుంటే గ్రౌండ్ లో తిరుగుతూ అడ్డలు వేసిన వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోబడుతాయని హెచ్చరించారు. ఈ ఆపరేషన్లో వన్ టౌన్ ఎస్ హెచ్ ఓ, ఎస్ఐపి 3 టౌన్ 3 టౌన్ స్టాఫ్ 18 యు ఆర్ టి టీమ్స్ మొత్తం 50 మంది పోలీస్ స్టాప్ ఈ ఆపరేషన్ లో పాల్గొన్నారు.

## ఈద్ మిలాప్‌కి డిప్యూటీ సీఎంను ఆహ్వానించిన మధిర ముస్లిం ఐక్య సంఘం



టైమ్స్ ఆఫ్ వార్త – బోనకల్

ముస్లిం ఐక్య సంఘం– మధిర నియోజకవర్గం కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల చివరన నిర్వహించ బోయే ఈద్ ములాప్ కార్యక్రమానికి స్థానిక శాసనసభ్యులు, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ని క్యాంపు కార్యాలయంలో ముస్లిం ఐక్య సంఘం కలిసి ఆహ్వానించారు అనంతరం సెంట్రల్ కమిటీ అధ్యక్షులు షేక్ మౌలానా ముజాహిద్ మాట్లాడుతూ ఈద్ మిలాప్ కార్యక్రమాన్ని మత సామరస్యానికి ప్రతీకగా జరుపుకుంటామని, ఈ కార్యక్రమంలో ఐదు మండలాల నుండి ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొంటారని ఈ కార్యక్రమానికి మధిర శాసన సభ్యులు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను ఆహ్వానించామని వారు తప్పకుండా రావడానికి ప్రయత్నిస్తానని తెలిపారు . ఈ కార్యక్రమం లో సెంట్రల్ కమిటీ ఉపాధ్యక్షులు హుస్సేన్ సాహెబ్ (కాంట్రాక్టర్), సెంట్రల్ కమిటీ సభ్యులు జానిమియా, బోనకల్ మండల అధ్యక్షులు షేక్ మహబూబ్ పాషా ,మధిర మండల అధ్యక్షులు గాలిబ్ సాహెబ్ ,మండల కాంగ్రెస్ మైనార్టీ అధ్యక్షులు జాకీర్ హుస్సేన్ ,పట్టణ కాంగ్రెస్ మైనారిటీ అధ్యక్షులు జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మారంలో బీజేపీ గావ్ బస్తీ.. అంబేద్కర్ విగ్రహ శుద్ధికరణ..

టైమ్స్ ఆఫ్ వార్త – ఎడపల్లి





నిజామాబాద్ జిల్లా ఎడపల్లి మండలం ధర్మారం గ్రామంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు కందగట్ల రాంచందర్ ఆధ్వర్యంలో గావ్, బస్తీ చలో అభియాన్ కార్యక్రమం ఆదివారం నిర్వహించారు.ఈ సంద ర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి పూలమాల వేశారు.అలాగే దళిత వాడలో ఊరేగింపు చేసి బిజెపి సంక్షేమ పథకాల గురించి ప్రజలకి తెలియజేశారు. సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అనంతరం దళిత వాడలో సహపంక్తి భోజనం చేస్తూ వారికి బిజెపి ప్రభుత్వం అమలు చేస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెపూల శ్రీనివాస్,మండల ప్రధాన కార్యదర్శి గెంటె శ్రీనివాస్ యాదవ్, మండల ఉపాధ్యక్షులు నాయిని లక్ష్మణ్ గౌడ్, దళిత మోర్చ కన్వీనర్ కోటేష్, మండల యువ మోర్చ కన్వీనర్ మోస్ర సాయి కుమార్, బూతు అధ్యక్షులు బంద అభిలాష్, రాకేష్, కుర్నపల్లి శంకర్, గంగాధర్, నాయకులు దేరడి నాగేష్, రఘు, అనుపమ్ రాకేష్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ ఆర్థిక సాయం




టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ

బాన్సువాడ నియోజకవర్గం రుద్రూర్ గ్రామానికి చెందిన చింతల రాజు– రేణుక దంపతుల కుమార్తె మహాన్విత క్యాన్సర్ వ్యాధితో మూడు నెలలుగా బాధపడుతుంది.స్థానిక బిజెపి నాయకుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న బాన్సువాడ నియోజకవర్గం బిజెపి నాయకుడు ఎన్ఆర్ఐ కోనేరు శశాంక్ 5000 రూపాయలు ఆర్థిక సాయం ప్రకటించారు.ఆదివారం బిజెపి నాయకులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి అభిమానులు, బాధిత కుటుంబ సభ్యులు, తదితరులు, పాల్గొన్నారు.

## పలు శుభ కార్యక్రమాలలో పాల్గొన్న పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గ పరిధిలోని పలువురు ఆత్మీయుల వివాహ వేడుకలకు మరియు శుభకార్యాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాసరెడ్డి , పోచారం సురేందర్ రెడ్డి . వారి వెంట ఆయన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, కుటుంబ సభ్యులు, తదితరులు, ఉన్నారు.

## కుస్తీ పోటీలను తిలకించిన పోచారం శ్రీనివాస్ రెడ్డి



టైమ్స్ ఆఫ్ వార్తు– బాన్సువాడ:

బాన్సువాడ గ్రామీణ మండలం దేశాయ్ పేట్ గ్రామంలో హనుమాన్ జయంతి సందర్భంగా ప్రతి సంవత్సరం గ్రామ కమిటి ద్వారా ఏర్పాటు చేసిన కుస్తీ పోటీలకు , బీర్కూర్ మండల కేంద్రంలోని రామాలయంలో జరిగిన రథోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు పోచారం శ్రీనివాస రెడ్డి .ఈ సందర్భంగా కుస్తీ పోటీల విజేతలకు బహుమతులు అందించిన పోచారం .స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు పోచారం వెంట ఉన్నారు.

# అంబేద్కర్ ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్ ది

**సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ను అడుగడుగునా అవమానించిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఆరోపించారు. అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం బిజెపి ఆధ్వర్యంలో జిల్లాలోని నస్పూర్ లో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన బీజేపీ నాయకుడు రఘునాథ్ వెరబెల్లి కలిసి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈసందర్భంగా నస్పూర్ పట్టణంలో సీసీసీ కార్నర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహాన్ని శుద్ధి చేసి, పూలమాల వేసి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు మాట్లాడుతూ,అంబేద్కర్ అంత్యక్రియలు ఢిల్లీలో జరగనివ్వకుండా ముంబైకి వారి పార్థివదేహాన్ని తరలించి, ఆ తరలింపుకయ్యే విమాన ఛార్జీల బిల్లులు చెల్లించాలని అంబేద్కర్ సతీమణికి బిల్లులు పింపిన నీచాతినీచమైన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని విమర్శించారు.శ్యామా ప్రసాద్ ముఖర్జీ,పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనా విధానాన్ని బలపరిచిన అంబేద్కర్ కు, ఆయన ఆలోచనలకు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రభుత్వం తగిన గౌరవం ఇస్తోందని తెలిపారు. భావితరాలకు అంబేద్కర్ చరిత్ర తెలిసేలా పంచ తీర్థాలను ఏర్పాటు చేయడంతో పాటు, దళితుడైన రామ్ నాథ్ కోవింద్ ను, ఆదివాసీ బిడ్డ ద్రౌపది ముర్ములను రాష్ట్రపతి చేశారని గుర్తు చేశారు. అణగారిన వర్గాల్లో వెలుగులు నింపిన అంబేద్కర్ కు భారతరత్న కోసం బిజెపి కృషి చేసిందన్నారు.అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా 12 మంది దళితులకు, 27 మంది ఓబీసీలకు, 8 మంది మహిళలకు మోదీ ప్రభుత్వం తమ కేబినెట్ లో చోటు కల్పించిందని తెలిపారు.అంబేద్కర్ కలలను సాకారం చేస్తూ, బడుగు బలహీన వర్గాల ప్రజలకు మోదీ ప్రభుత్వం అభివృద్ధిని పరిచయం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షులు నగునూరి వెంకటేశ్వర్ గౌడ్, నాయకులు దుర్గం అశోక్, కొయ్యల ఎమాజీ, పెద్దపల్లి పురుషోత్తం, అమరరాజుల శ్రీదేవి, కోడి రమేష్, గాజుల ముఖేష్ గౌడ్, బియ్యాల సతీష్ రావు, మున్నరాజ సిసోడియా, బత్తుల సమ్మయ్య, సత్రం రమేష్ లు పాల్గొన్నారు.

since: 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 14-04-2025



## జార్జి రెడ్డి ఆశయాల సాధనకై పోరాడాలి

- పాఠ్యపుస్తకాలలో జార్జిరెడ్డి జీవిత చరిత్రను పొందుపరచాలి
- పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



ఉస్మానియా ధృవతార జార్జిరెడ్డి అమరత్వాన్ని స్మరించుకుంటూ విద్యార్థులు, యువకులు ఆయన ఆశయ సాధనలో విద్యలో మనువాద భావజాలాన్ని రద్దు చేయడానికి ఉద్యమాలు చేపట్టాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం (పిడిఎస్యు) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో పిడిఎస్యూ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ఉస్మానియా క్రాంతి ధార కామ్రేడ్ జార్జ్ రెడ్డి 53వ వర్ధంతి సభను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జార్జిరెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులు అర్పించారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్ మాట్లాడుతూ, ఉస్మానియా యూనివర్సిటీలో మతోన్మాదానికి ,మహిళలపై లైంగిక దాడులకు వ్యతిరేకంగా పిడికిలి బిగించి, పోరాడిన విప్లవ, విద్యార్థి నాయకుడు జార్జి రెడ్డి, క్యాంపస్ లో జరుగుతున్న అన్యాయాలను, లంపెన్ గుండాల దాడులను ఎదిరించాడని తెలిపారు. సమసమాజ స్థాపనకు ఉద్యమిస్తున్న జార్జ్ రెడ్డి ఎదుగుదలని జీర్ణించుకోలేని మతోన్మాద గుండాలు ఆయన హత్య చేశారన్నారు. ఆయన ఆశయాల సాధనకై పోరాడాలని,అమరత్వాన్ని స్మరించుకుంటూ, మన బాధ చాలా భావజాలాన్ని రద్దు చేయడానికి ఉద్యమించాలన్నారు. జార్జి రెడ్డి జీవిత చరిత్రను పాఠ్యపుస్తకాలలో పొందుపరచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యూ జిల్లా ఉపాధ్యక్షుడు పి సికిందర్, నాయకులు శశి కుమార్, మధు, మోహన్, నిరాజ్ లు పాల్గొన్నారు.

## మే 20న దేశ వ్యాప్త సమ్మెను విజయవంతం చేయండి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

కేంద్రంలోని బిజెపి నరేంద్ర మోడీ పథకం 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్ లుగా మార్చి, అమలుపరిచే విధానాన్ని వ్యతిరేకిస్తూ మే 20న నిర్వహించూ దేశవ్యాప్త సమ్మెలో కార్మికులందరూ పాల్గొని, విజయవంతం చేయాలని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ (సిఐటియు) రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంద నరసింహ రావు లు పిలుపునిచ్చారు. ఆదివారం జిల్లాలోని సింగరేణి శ్రీరాంపూర్ ఏరియాలో యూనియన్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశానికి వారు ముఖ్యఅతిథులుగా హాజరైయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ, బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలంటే కార్మిక లోకం మేలుకోవాలని, కార్మికులందరూ ఐక్యంగా ఉంటేనే తమ హక్కులను సాధించుకోవడానికి వీలవుతుందని తెలిపారు. బిజెపి ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలన్నీ కార్పొరేట్ వ్యవస్థలకు అప్పజెప్పే ప్రయత్నంలో ఉందని ఆరోపించారు. అందులో భాగంగానే సింగరేణిని సైతం ప్రైవేట్ పరం చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు. బ్రిటిష్ కాలంలో 44 కార్మిక చట్టాలకు గాను 29 కార్మిక చట్టాలను తుంగలో తొక్కేయడంతో పాటు 15 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చేయడం జరిగిందన్నారు. ఇటువంటి విషయాలపై కార్మికులను చైతన్యవంతలై ప్రశ్నించాలని పిలుపునిచ్చారు. సింగరేణిలో గెలిచిన గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలతో పాటు అన్ని కార్మిక సంఘాలు కలుపుకొని, దేశ వ్యాప్త సమ్మె విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు ఆధ్వర్యంలో ఏప్రిల్ 27న గోదావరిఖనిలో నిర్వహించే శిక్షణ తరగతులలో యువ కార్మికులు పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్



శ్రీరాంపూర్ బ్రాంచ్ అధ్యక్షుడు గుల్ల బాలాజీ, ఏరియా కార్యదర్శి అంబాల శ్రీనివాస్, శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనుల పిట్ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పర్యటనకు పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధం

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్


టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టు విక్రమార్క పర్యటనకు సంబంధించి పూర్తి స్థాయి ఏర్పాట్లతో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. ఏప్రిల్ 14న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన, ఇతర కార్యక్రమాలలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్ అండ్ కామర్స్, లెజిస్లేటివ్ అఫైర్స్ శాఖామంత్రి డి శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) లతో పాల్గొనడంలో భాగంగా జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాట్లను మంచిర్యాల నియోజకవర్గ శాసనసభ్యులు



కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శివాజీ, మండల తహశీల్దార్ రఫతుల్లా లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం కాలేజ్ రోడ్డులోని మహా ప్రస్థానం పనులను పరిశీలించి, ప్రారంభానికి సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## శుభకార్యాలకు హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల,పెంటాల పుల్లయ్య.



టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

చింతకాని ఖమ్మం లో పలు శుభకార్యాలకు హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు .మొదటిగా నాగిలిగొండ గ్రామంలో జరుగుతున్నటువంటి ఆళ్ల బాబు పుష్పవతి కుమార్తె ప్రధానం కార్యక్రమానికి హాజరై కాబోయే వధువుని ఆశీర్వదించారు.అనంతరం ఖమ్మంలోజరుగుతున్నటువటి ముదిగొండ మండలం పంద్రేగి పల్లి నాయకులు సిల్వ రాజు అన్న కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో చింతకాని మండల, ముదిగొండ మండల మాజీ ప్రజా ప్రతినిధులు,పెంటాల పుల్లయ్య, మంకెన రమేష్ ,గురజాల హనుమంతరావు,కొంగర శ్రీనివాసరావు, గడ్డం శ్రీనివాసరావు ,నరసయ్య, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరైనారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రఘురాం రెడ్డి సిఫారసు మేరకు మంజూరైన సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం బోనకల్ మండల పరిధిలోని తూటికుంట్ల గ్రామంలో ఆదివారం జరిగింది.కాంగ్రెస్ పార్టీ బోనకల్ మండల ముఖ్య నాయకుల చేతుల మీదుగా లబ్దిదారులకు చెక్కులను అందించారు. బోనకల్ గ్రామానికి చెందిన మరీదు మౌనికకు రూ. 25000, గోవిందాపురం (ఎల్ )గ్రామానికి చెందిన రాచ బంటి బ్రహ్మంకు రూ. 20000,ముష్టికుంట గ్రామానికి చెందిన దొడ్డ వెంకటేశ్వరుకు రూ.32,500 మంజూరు కాగా వారికి అందించారు.ఈ కార్యక్రమంలో టెలికం అడ్వైజరీ కమిటీ మెంబర్ ఉమ్మినేని కృష్ణ, నాయకులు తోటకూర వెంకటేశ్వరరావు, భాగం నాగేశ్వరరావు,బోయినపల్లి మురళి, చింతల చెరువు లక్ష్మీనారాయణ,ఊటుకూరి బాలకృష్ణ, చిలక శివ,కొల్లి ఉపేందర్ పాల్గొన్నారు.

## గురుద్వారాను సందర్శించిన పోలీస్ కమీషనర్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ క్రైమ్



నిజామాబాదు జిల్లా కేంద్రం లో గల గురు ద్వారాలో నిర్వహిస్తున్న బైసాఖి సందర్భంగా నిజామాబాదు పోలీస్ కమీషనర్ పి. సాయి చైతన్య గురుద్వారాను సందర్శించారు. ఈ సందర్భంగా సిక్ సమాజ కమిటీ సభ్యులతో కలిసి వివరాలు సేకరించడంతోపాటు పలు అంశాలపై చర్చించారు. ప్రతి సంవత్సరం ప్రతిష్టాత్మకంగా సిక్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించే బైసాకి ఊరేగింపు జరిగే మార్గాన్ని క్షుణ్ణంగా పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో గురుద్వారా కమిటీ ప్రతినిధి దర్శన్ సింగ్ సోఖీ, గురునాం సింగ్ సోఖీ, సభ్యులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన అంబేద్కర్ జయంతి వేడుకలు నేడు ఘనంగా జరుపుకోవాలని...



### మాజీ ఏఎంసీ చైర్మన్ నెర్రె నర్సింలు...

టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

గ్రామ గ్రామాన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవాలని పిలుపునిచ్చిన దళిత సంగం డివిజన్ నాయకులు, మాజీ ఏఎం సి చైర్మన్ యన్ నర్సింలు ఆదివారం ఒక ప్రకటన లో పిలుపునిచ్చారు.రేపు కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను ప్రతి గ్రామంలో అంబేద్కర్ యువజన సంగం అధ్యక్షులు , దళిత సంఘాలు నాయకులు ఘనంగాజయంతినిర్వహించుకొని మనందరినీ ఐక్యతను చాటాలని మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యన్ నర్సింలు కోరడం జరిగింది.

## బీర్కూరులో బిజెపి గావ్ చలో.. బస్తీ చలో.. మహోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం బీర్కూర్ బిజెపి పార్టీ ఆధ్వర్యంలో గావ్ చలో... బస్తీ చలో... మహోత్సవం లో భాగంగా ఆదివారం బీర్కూరు గ్రామంలో బాన్సువాడకు చెందిన నాయకులు జిల్లా వైస్ ప్రెసిడెంట్ పైడిమలీ లక్ష్మీనారాయణ, టౌన్ సెక్రెటరీపాశంభాస్కర్పర్యటించడం జరిగింది. ఈ సందర్భంగా కేంద్రం చేపడుతున్న అభివృద్ధి పనుల గురించి వివరించడం జరిగింది. ఆర్టికల్ 370 ,కిసాన్ సమన్ నిది కింద 6000 రూపాయలు ఇస్తుందని, గరీబ్ అన్న కళ్యాణ్ యెజన కింద సన్న బియ్యం ఇస్తుందని, మొన్న జరిగిన రాజ్యసభలో వాక్స్ చట్టం బిల్లు సవరణ చేయడం జరిగిందని, అదేవిధంగా కేంద్రం చేపడుతున్న అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతుందని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీర్కూర్ మండల్ జనరల్ సెక్రెటరీ మల్లెల యోగేశ్వర్, నాయకులు సాయిబాబా, వడ్ల బసవరాజ్, శంకర్, పాల్గొనడం జరిగింది.

## కురిసిన వర్షం - తడిసిన ధాన్యం



తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త

తిరుమలగిరి మండలం తొండ గ్రామంలో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఐకెపి సెంటర్లో ఉంచిన ధాన్యం తడిసి ముద్దయింది. ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభమై నాలుగు రోజులైనా నేటికీ కాంటాలు కాకపోవడంతో ధాన్యం నిలువలు ఎక్కువగా ఉన్నవి. దీంతో ఆదివారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ధాన్యం తడిసి ముద్దయింది . రైతులు కన్నీటి పర్యంతం అయినారు. రైతులు ఆరుగాలం కష్టపడి పంట పండిస్తే నేటికీ కాంటాలు మొదలు కాకపోవడంతో తీవ్ర ఆందోళన చెందుతున్నారు.రైతులు ఇప్పటికైనా తక్షణమే కాంటాలు మొదలుపెట్టాలని రైతులు అధికారులను వేడుకుంటున్నారు.

## కానిస్టేబుల్ డేగావత్ రమేష్ రాథోడ్ మృతి

### భౌతికాయానికి పూలమాలవేసి నివాళులర్పించిన డిఎస్పీ పార్థసారథి



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిది(పోతరాజు వెంకన్న)

తిరుమలగిరి హెడ్ కానిస్టేబుల్ డేగావత్ రమేష్ రాథోడ్ డ్యూటీ విధులు నిర్వహి స్తుండగా గుండె పోటుతో అకస్మాత్తుగా ఉప్పకూలరు వెంటనే ఆసుపత్రికి తర లిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందారు. కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీ రయ్యారు. తుంగతుర్తిలో ఆయన భౌతిక ఖాయానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న సూర్యాపేట డిఎస్పీ పార్థ సారధి, పోలీస్ సంఘ జిల్లా అధ్యక్షులు రాంచందర్ గౌడ్,తుంగతుర్తి సీఐ నరసింహ రావు,తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు, చివ్వేంల ఎస్సై మహేశ్వర్, పలువురు పోలీస్ అధికారులు ,ప్రజ ప్రతినిధులు ఉన్నారు.

## గుండెపోటుతో హెడ్ కానిస్టేబుల్ మృతి

తిరుమలగిరి/టైమ్స్ ఆఫ్ వార్త



పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న డేగావాత్ రమేష్ హెడ్ కానిస్టేబుల్ ఆదివారం నాడు మధ్యాహ్నం 1. 20 నిమిషాల సమయంలో గుండెపోటుతో మృతి చెందాడు. ఆదివారం నాడు విధులు నిర్వహిస్తున్న హెడ్ కానిస్టేబుల్ రమేష్ కు గుండెపోటు రావడంతో పోలీస్ సిబ్బంది సిపిఆర్ నిర్వహిస్తూ పోలీసు వాహనంలో మున్సిపల్ కేంద్రంలోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు డాక్టర్ నిర్ధారించాడు.రమేష్ కు ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా రమేష్ మృతి పట్ల తిరుమలగిరి ఎస్సై వెంకటేశ్వర్లు తోపాటు పోలీస్ సిబ్బంది సంతాపం వ్యక్తం చేశారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
14-04-2025


# ‘ఆకట్టుకున్న ఈస్టర్ కంటాట’



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కల్చరల్

యేసుక్రీస్తు మరణ పునరుత్థాన నాటిక ఈస్టర్ కంటాట ప్రదర్శన భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా నిజామాబాద్ పాస్టరేట్ కమిటీ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని కంటేశ్వర్ లో గల సిఎస్ఐ గ్రౌండ్ లో ఈ ప్రదర్శనను భారీ ఎత్తున నిర్వహించారు. గ్లోబల్ క్రిస్టియన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 2014 నుంచి దేశవ్యాప్తంగా ఈ ఈస్టర్ కంటాట ప్రదర్శనను ఆయా ప్రాంతాలలో నిర్వహిస్తున్నారు. అయితే జి సి ఈ ఏ ఫౌండర్ మెంబర్ అస్సాం కు చెందిన రెవరెండ్ ఉదయ రాజ్ పర్యవేక్షణలో ఈ ప్రదర్శన జరిగింది. మానవుల పాపాల కోసం యేసుక్రీస్తు సిలువపై బలియాగమైన సందర్భాలను, సన్నివేశాలను కళ్ళకు కట్టినట్టుగా ప్రదర్శించారు. యోహాను చే బాప్తిస్మం పొందిన యేసుక్రీస్తు అక్కడి నుంచి మొదలుకొని తన 12 మంది శిష్యులతో కలిసి వారితో మాట్లాడిన మాటలు, తెల్లవారుజామున కోడి కూయక ముందే యేసుక్రీస్తును అప్పగించడం, ఆ తర్వాత పొంతిపిలాతు తీర్పు, గోల్గొత్త కొండపై చిత్రహింసలు ఎదుర్కొని ఘోరమైన సిలువ మ్రానుపై యేసుక్రీస్తు బలియాగమైన సన్నివేశాలు ప్రతి ఒక్కరిని కదిలింపజేశాయి. అదేవిధంగా సిలువపై మరణించిన యేసు క్రీస్తు పాతి పెట్టబడి మూడవరోజు మరణమును జయించి తిరిగి లేచిన సన్నివేశాలు వీక్షకులను ఆశ్చర్యపరిచాయి. అయితే గ్లోబల్ క్రిస్టియన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ కు చెందిన సుమారు 50 మంది కళాకారుల బృందం చే ప్రదర్శింపబడిన ఈ కాంటాటా ప్రత్యేక ఆకర్షణగా నిలవడం విశేషం. ఈ సందర్భంగా స్థానిక చర్చ్ ఫాదర్ ప్రెస్బిటర్ ఇంచార్జ్ రెవరెండ్ సి. హెచ్. జార్జ్ నేతృత్వంలో నిర్వహించిన ఈ ప్రదర్శన అనంతరం ఆయనను జిసిఈఏ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా నిజామాబాద్ సీఎస్ఐ పాస్టరేట్ కమిటీ ఆధ్వర్యంలో ఇంతటి అద్భుతమైన ప్రదర్శనను నిర్వహించిన జిసిఈఏ ఫౌండర్ మెంబర్



రెవరెండ్ ఉదయరాజును ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సహాయక గురువులు ప్రెస్బిటర్ బి. ప్రకాష్, ప్రెస్బిటర్ బి. కృపాకర్, పాస్టరేట్ సెక్రటరీ దాసరి సుధీర్ ప్రకాష్ రావు, పాస్టరేట్ ట్రెజరర్ నీరతి పవన్ కుమార్, పాస్టరేట్ స్టీవార్డ్ పడితెం జయప్రసాద్, బుడ్డా వినోద్ ప్రశాంత్ కుమార్, ప్రాపర్టీ సెక్రటరీ సంజు జార్జ్, ఉమెన్ సెక్రటరీ మేరీ, ఫాస్టరేట్ యూత్ సెక్రటరీ సానం ప్రసన్న కుమార్ బాబ్జి, ప్రణయ్ సోనా, జయనంద్ ప్రీస్లీ, చాల్స్ విలియం లక్, ఐజయ్య ప్రదీప్, మెదక్ డయాసిస్ రిజిస్ట్రార్ వి. ఎస్. శైలేందర్ టోని, యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ బాధ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థినీల ఆత్మీయ సమ్మేళనం



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2000- 01 విద్య సంవత్సరంలో 10వ తరగతి పూర్తి చేసిన పూర్వ విద్యార్థినీల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని పాఠశాల ఆవరణలో ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో పూర్వ విద్యార్థినీలు అందరూ ఒకచోట చేరి, చిన్ననాటి మధుర స్మృతులను గుర్తు చేసుకున్నారు. బాల్య మిత్రులందరు ఒకరి యోగక్షేమాలు మరొకరు అడిగి తెలుసుకొని, పాఠశాలలో గడిపిన చిన్ననాటి మధురానుభూతులను నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పి, ప్రయోజకులుగా తీర్చిదిద్దిన పాఠశాల ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలు అందజేశారు.అనంతరం పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ, సుదీర్ఘ కాలం అనంతరం బాల్య మిత్రులు కలిసి చదువుకున్న పాఠశాల లో కలుసుకొని ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొనడం జీవితంలో మరిచి పోలేనిదని తెలిపారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో నాటి ఉపాధ్యాయులు నాగేశ్వర్ గౌడ్, స్వామి, గురుప్రసాద్, రాజలింగు, రామస్వామి, రమాదేవి, జ్యోతి, విద్యార్థినీలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మృతి

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని యాపల్ ప్రాంతంలోని జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు మృతి చెందిన సంఘటన ఆదివారం పట్టణంలో చోటుచేసుకుంది. పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం అంగన్వాడీ ఉపాధ్యాయురాలు మహంకాళి భూదేవి (65) ఆదివారం అవసరం నిమిత్తం ఏరియా జిఎం కార్యాలయం వైపు గల కిరాణా దుకాణానికి వెళ్లి, మరల ఇల్లందు గెస్ట్ హౌస్ వైపు ఉండే తన ఇంటికి తిరిగి వస్తూ ఉండగా, జాతీయ రహదారి 363 ను దాటుతున్న క్రమంలో బెల్లంపల్లి వైపు నుండి మంచిర్యాల వైపుకు వేగంగా వెళుతున్న కారు (టీఎస్ 19 టి 5562)ను, డ్రైవరు అతివేగంగా, అజాగ్రత్తగా, నిర్లక్ష్యంగా వాహనాన్ని నడుపుతూ, రోడ్డును దాటుతున్న భూదేవిని ఢీకొట్టాడు. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. ఈ మేరకు మృతురాలి కుమారుడు మహంకాళి మోహన్ రాజ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజలు రహదారిని నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే దాటాలని, ఒకవేళ కొన్ని సందర్భాలను దాటవలసి వచ్చినప్పుడు జాగ్రత్తగా చూసుకొని, దాటాలని, దీంతో రోడ్డు ప్రమాదాలకు ఆస్కారం ఉ ఒడదని తెలిపారు. అదేవిధంగా జన సమూహ ప్రాంతాలలో వాహనదారులు సైతం నెమ్మదిగా, జాగ్రత్తగా, చూసుకొని వెళ్లాలని సూచించారు.

## భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలో క్రైస్తవులు ఆదివారం ఎంతో భక్తి శ్రద్ధలతో మట్టల ఆదివారాన్ని నిర్వహించారు. సిఎస్ఐ సేంట్ థామస్ చర్చ్ సంఘ సభ్యులు సింగరేణి పాఠశాల మైదానం నుండి ఈతమట్టలు చేతపట్టి, హొసన్న గీతం పాడుతూ, పట్టణ మార్కెట్ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించి, అనంతరం చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చి పాస్టర్ రేవ బంటు జెర్మీయా మాట్లాడుతూ, ఏసుక్రీస్తు పునరుత్థాన పండుగను(ఈస్టర్) పురస్కరించుకుని, ఆయన అనుభవించిన శ్రమదినాలకు గుర్తుగా 40 రోజులపాటు క్రైస్తవులంతా ఉపవాసంలోను, దానధర్మంలోను పాల్గొంటారని తెలిపారు. యేసుక్రీస్తు యెరుషలేములోకి ప్రవేశించిన రోజున మట్టలను అలంకరించి, ఆయనకు స్వాగతం పలుకుతారని, ఈ నేపథ్యంలో మట్టల ఆదివారం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఉపవాసదీక్షలు ఆఖరి వారానికి చేరుకోవడంతో ఈ వారం రోజులపాటు చర్చిలలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నమని తెలిపారు. అదేవిధంగా సండే స్కూల్ సూపరింటెండెంట్ సంతపురి సుమిత్రసునీల్ కుమార్ ఆధ్వర్యంలో సండే పాఠశాలకు చెందిన చిన్నారులు వివిధ రూపాల్లో యేసుక్రిస్తు పుట్టు పూర్వోత్తరాలు తెలిపేలా సాంస్కతిక ప్రదర్శనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి జిల్లా పర్యటన

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐబి చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరవుతారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ప్రత్యేక అధికారి సత్యనారాయణ ఆదివారం ప్రకటనలో తెలిపారు. ఏప్రిల్ 14న మధ్యాహ్నం 1 గంటల నుండి సాయంత్రం 3.30 గంటల వరకు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనుల పరిశీలన, గ్రామీణ కళాకారులతో చర్చ అనంతరం స్థానికంగా ఏర్పాటు చేసిన కార్యక్రమాలలో రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర సమాచార సాంకేతిక, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, ఇండస్ట్రీస్, కామర్స్, లెజిస్లేటివ్ అఫైర్స్ శాఖా మంత్రి డి శ్రీధర్ బాబు, రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, మంత్రి ధనసరి అనసూయ (సీతక్క) లతో కలిసి హాజరవుతారని తెలిపారు.

## బిజెపి ఆధ్వర్యంలో గ్రామ చలో బస్తీ చలో

### కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరిస్తూ వినూత్న కార్యక్రమం

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ అధ్యక్షులు కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి పిలుపుమేరకు బోనకల్ మండలం రావినూతల గ్రామంలో గ్రామ చలో బస్తీ చలో కార్యక్రమం బోనకల్ బిజెపి మండల అధ్యక్షురాలు తాళ్లూరి మౌనిక ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా రావినూతల గ్రామంలోని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని శుభ్రంగా కడిగి శుద్ధి చేయడంతో పాటు విగ్రహం చుట్టూరు ఉన్న చెత్తను ఊడ్చి తొలగించడం జరిగిందన్నారు. అదేవిధంగా బాబా సాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల కోసం ఎనలేని కృషి చేసిన మహానుభావులనీ అటువంటి మహనీయుడిని కాంగ్రెస్ కమ్యూనిస్టు పార్టీలు కలిపి ముంబైలో జరిగినటువంటి ప్రత్యక్ష ఎన్నికలలో బాబా సాహెబ్ అంబేద్కర్ ని ఓడించడం జరిగిందన్నారు. అంబేద్కర్ ఆశయ సాధన కోసం నరేంద్ర మోడీ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, మధిర అసెంబ్లీ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు, మాజీ మండల అధ్యక్షులు వీరపనేని అప్పారావు, దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లూరు సురేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోళ్ల బిక్షపతి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి పాపారావు , ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జంపాల రవికుమార్, మహిళా మోర్చా నాయకురాలు సంగీత, మండల



నాయకులు మల్లాచారి, కోటేశ్వరరావు , యువమోర్చా నాయకుడు పరుశురాం, ఓబీసీ మోర్చా నాయకుడు పరుశురాం, మండలం నాయకులు శాస్త్రి , తదితరులు పాల్గొన్నారు.

## చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయండి



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం దినోత్సవం సందర్భంగా ఏప్రిల్ 27న వరంగల్ లో నిర్వహించూ బహిరంగ సభకు అధిక సంఖ్యలో హాజరై, విజయవంతం చేయాలని బిఆర్ఎస్ పార్టీ చెన్నూర్ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ రాజా రమేష్, టిబిజికేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు మేడిపల్లి సంపత్ లు కోరారు. ఆదివారం పట్టణంలోని టిబిజికేఎస్ యూనియన్ కార్యాలయంలో చలో వరంగల్ బిఆర్ఎస్ రజతోత్సవ సభ వాల్ పోస్టర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ పట్టణ నాయకులు, కార్యకర్తలు, టిబిజికేఎస్ నాయకులు, విద్యార్థి, సోషల్ మీడియా,మహిళ నాయకులు పాల్గొన్నారు.

## తొమ్మిది లీటర్ల దేశిదారు మద్యం స్వాధీనం

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-



జిల్లాలోని బెల్లంపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో అక్రమంగా దేశదారు మద్యం కలిగి ఉన్న నిందితురాలని అదుపులోకి తీసుకొని, తొమ్మిది లీటర్ల దేశిదారు మద్యాన్ని స్వాధీనం చేసుకోవడం జరిగిందని బెల్లంపల్లి 2 టౌన్ ఎస్ఐ కే మహేందర్ తెలిపారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశదారు మద్యం కలిగి ఉన్నారనే విశ్వసనీయ సమాచారం మేరకు బెల్లంపల్లి పట్టణంలోని హనుమాన్ బస్తికి చెందిన కోట సారమ్మ వద్ద నుండి తొమ్మిది లీటర్ల దేశదారు మధ్యాన్ని స్వాధీనం చేసుకుని, ఆమె ను అదుపులోకి తీసుకుని, పంచనామ నిర్వహించి, అనంతరం ఆమెపై కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు.

## సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలపై డిప్యూటీ సీఎంకు వినతి పత్రం

### అందించిన ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు

టైమ్స్ ఆఫ్ వార్త - బొనకల్



ఎస్ టి ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు హైదరాబాద్ ప్రజాభవన్ నందు సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ని కలిసి సబ్ కమిటీ సమావేశంలో సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ ,అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు .ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం స్పందిస్తూ తప్పనిసరిగా సబ్ కమిటీ సమావేశంలో చర్చిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆ సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ మహబూబ్ బాషా, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి, ఎస్టిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు దేవరకొండ సైదులు కి కృతజ్ఞతలు తెలిపారు.

## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

టైమ్స్ ఆఫ్ వార్త, నాగారం

నాగారం మండల కేంద్రానికి చెందిన పోతుగంటి సురేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయనతో పాటు 2010-13లో సూర్యాపేటలోని స్పందన డిగ్రీ కళాశాలలో కలిసి చదువుకున్న స్నేహితులు రూ. 30 వేలు సమీకరించి ఆదివారం సురేష్ కుటుంబ సభ్యులకు అందించి, కుటుంబ సభ్యులకు అండగా వుంటమన్నారు. కార్యక్రమంలో చైతన్య షేక్ ఆరిఫ్, సందీప్, దేవయ్య, శ్రీనివాస్, శేఖర్, దిలీప్, వీరేష్, ప్రవీణ్, గణేష్, పాల్గొన్నారు



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
14-04-2025



### భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రం తెచ్చిన

# వక్ఫ్ సవరణ చట్టాన్ని ఉపసంహరించుకోవాలి

- వక్ఫ్ బచావో మార్చ్ లో పాల్గొన్న వేలాది మైనార్టీ, లౌకికవాదులు
- కేంద్ర ప్రభుత్వం వ్యతిరేకంగా చేసిన నినాదాలతో హెూరెత్తిన ధర్నా ప్రాంగణం
- బషీర్ బాగ్ రోడ్ లో బైఠాయించిన వేలాది మంది ముస్లింలు, మద్దతు పలికిన నాన్ ముస్లిం సోదరులు





టైమ్స్ ఆఫ్ వార్త - ప్రత్యేక ప్రతినిధి కాజా భాయ్

కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా కలిగి ఉన్న ముస్లిం మైనార్టీల వక్ఫ్ బోర్డు భూములను లాక్కో వాలనే కుట్రలో భాగంగా వక్ఫ్ సవరణ చట్టాన్ని తెచ్చిందని టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సలహాదారులు షబ్బీర్ అలీ, పార్లమెంట్ సభ్యులు ఉస్మాన్ మహమ్మద్ అంద్రీ, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, తెలంగాణ వక్ఫ్ బోర్డ్ చైర్మన్ అజ్మతుల్లా హుస్సేని, హైదరాబాద్ రాష్ట్ర నాయకులు తదితరులు మాట్లా డారు. భారతదేశంలోని కోట్లాది మంది మైనార్టీ ముస్లిం సోదరులకు అన్యాయం జరిగేలా కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పార్ల మెంటు ఉభయ సభల్లో సమగ్రంగా చర్చించ కుండా, దొంగ చాటున కొన్ని సెక్షన్లు తుది సమయాన మార్చి చట్టం రూపంలో ఆమోదింప చేసుకున్నదని వారందరూ ఆరోపించారు. ఆదివారం హైదరాబాదులోనిబషీర్ బాగ్ రోడ్డుపై బైఠాయించి భారీ ర్యాలీని నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ కేవలం రాజ్యాధికారం కోసం ముస్లిం హిందూ వివాదాలను సృష్టించి పబ్బం గడుపుకోవాలని చూస్తుందని ఆరోపించారు. అంతేగా క ఎన్డిఏ ప్రభుత్వ నడుపుతున్న కేంద్ర ప్రభుత్వం వివిధ వర్గాల మధ్య విభేదాలను సృష్టించి, కుల మతాల మధ్య వర్గ విభేదాలను సృష్టించాలనే ఉద్దేశంతో తన ప్రభుత్వ భాగస్వా ములను ఈడి, సిబిఐ, ఇన్ కంటాక్స్ అను రాజ్యాంగబద్ధ సంస్థలతో ఎదిరింపజేసుకొని వక్ఫ్ బోర్డు ఆస్తులను ఆమో దింప చేసుకున్నదే తప్ప దేశవ్యాప్తంగా చోటు చేసుకుంటున్న వ్యతిరేకతను ఊహించుకోలేకపోయారని వారు నిషితంగా విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పార్లమె ంట్, రాజ్యసభలో ఆమోదింప చేసుకుని ప్రవేశపెట్టి చట్టాన్ని చేసిన కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ చట్టాన్ని వెనక్కి తీసుకోలేకపోతే దేశవ్యాప్తంగా మరో పోరాటానికి దేశ ప్రజలు సిద్ధమవుతారని వారు దోస్త్ అని చెప్పారు. రాష్ట్ర నలుమూ లల నుండి వక్ఫ్ బోర్డు కాపాడండి, రాజ్యాంగాన్ని రక్షించుకోండి అంటూ చేసిన నినాదాలు మిన్నంటాయి. వేద జిల్లాల నుండి ధర్నాలు పాల్గొనేందుకు తరలివచ్చిన వేలాదిమంది ముస్లింలు ప్లే కార్డులను పట్టుకొని బషీర్ బాగ్ కు చేరుకన్నారు. పెద్ద ఎత్తున రోడ్డుపై బైఠాయించి నిరసనను వ్యక్త పరిచారు. అనంతరం జాతీయ జెండాలు, నల్ల జెండాలను చేతబూనీ కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ బషీర్ బాగ్ లోని డాక్టర్ బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహం నుంచి ట్యాంక్ బండ్ వద్ద గల డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ చేపట్టారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును రద్దు చేయాలని, కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రధాని నరేంద్రమోడీ డౌన్, డౌన్ అంటూ నినాదాలు చేశారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద రోడ్డుపై బైఠాయించారు.దీంతో ట్రాఫిక్ కు తీవ్ర అంతరాయం ఏర్పడింది.పోలీసులు ట్రాఫిక్ ను వివిధ మార్గాలకు మళ్ళించారు. ఈ ర్యాలీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉస్మాన్ బింగ్, ముస్లిం నాయకులు పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద జరిగిన సమావేశంలో పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ ఆలీ, పార్లమెంట్ సభ్యులు ఉస్మాన్, మహ్మద్ అంద్రి, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, వక్ఫ్ బోర్డు ఛైర్మన్ అజ్మతుల్లా హుస్సేనీ తదితరులు మాట్లాడారు. దేశంలోని కోట్లాది మంది ముస్లింలకు అన్యాయం జరిగేలా వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ఉందని ఆరోపించారు.వెంటనే ఆ బిల్లును ఉ పసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.పేద ముస్లింల ఆస్తులు, భూములను దోపిడీ చేసేందుకే బిల్లును కేంద్రం తీసుకువచ్చిందన్నారు. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ముస్లింలు ఈ బిల్లును వ్యతిరేకిస్తున్నారని వారు వివరించారు. బిల్లును ఉపసంహరించేంత వరకు ఉద్యమాలు కొనసాగు తాయని హెచ్చరించారు. ముస్లింల మెజార్టీ వాళ్లతో ప్రభుత్వా లు ఏర్పాటు చేసుకొని ఎన్డీఏ సంకీర్ణ ప్రభుత్వంలో చేరి బిజెపి ప్రవేశపెట్టిన వక్ఫ్ బిల్లును సమర్థిస్తారా అని హెచ్చరించారు. ఎన్ డి ఏ మిత్రపక్షాల ప్రభుత్వాలు భారతదేశం యొక్క మనస్సాక్షిని దెబ్బతీయడమే లక్ష్యంగా పెట్టుకొని బిజెపి ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును మద్దతు పలికాయని వచ్చే సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న మైనార్టీ ముస్లింలు వారికి బుద్ధి చెప్పబోతున్నాయని హెచ్చరించారు. భారతీయ జనతా పార్టీ తన అధికారాన్ని దక్కించుకోవడానికి కులాలు మతాల మధ్య చిచ్చుపెట్టి బబ్బం గడుపుకోవాలని చూస్తుందని విమర్శించారు. ఈ వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లును బచావో.. దేశానికి రక్షించండి అంటూ చేపట్టిన మార్చ, ధర్నా కార్యక్ర మంలో వివిధ జిల్లాల నుండి మైనార్టీ ముస్లింలు, లౌ కికవాదులు భారీ ఎత్తున తరలిరావడం విశేషం. యాదాద్రి భువనగిరి జిల్లా నుండి టిపిసిసి ప్రధాన కార్యదర్శి రత్న ప్రమోద్ కుమార్, మైనార్టీ విభాగం నాయకులు రఫీ యుద్దీన్ గౌరీ, ఎండి నజీర్, సయ్యద్ ఆమెర్, ఎండి సిరాజ్, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషిచేసిన వారికి అవార్డుల ప్రధానం


టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి




యాదవ రాజ్యాధికార సాధికార బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో బిందెశ్వర్ ప్రసాద్ మండల్ గారి వర్ధంతి సందర్భంగా సామాజిక సేవ ప్రజా సమస్యలపై పరిష్కారం కోసం నిరంతరం పని చేసే వారికి అవార్డుల ప్రధానం జరిగిందని రాజ్యాధికార వ్యవస్థాపక అధ్యక్షుడు బడుగుల నాగార్జున తెలిపారు. హైదరాబాదులోని అశోక్ బాబు గ్ ప్రెస్ క్లబ్ లో యాదవ రాజ్యాధికార సాధికార బీసీ ఐక్యవేదిక ఆధ్వర్యంలో మండల్ వారి వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక సేవ సర్పంచులకు ప్రభుత్వం చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులపై రాజీలేని పోరాటం నిర్వహిస్తున్నందుకు బీసీ మండల్ మనవడు విఆర్ రాష్ట్రానికి చెందిన సూరత్ మండల్ ఆంధ్ర ప్రదేశ్ బిసి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు బోడ రామచంద్ర యాదవ్, కృష్ణయ్య, లతో పాటు యాదవ రాజ్యాధికార వ్యవస్థాపక అధ్యక్షులు బడుగుల నాగార్జున యాదవ్ చేతుల మీదుగా వీరికి అవార్డులను ప్రధానం చేసినారని తెలిపారు.

## బూట్లలో ఆరు కోట్ల బంగారం

పాదరక్షలలో బంగారం దాచుకుని వచ్చాడు ఓ విమాన ప్రయాణికుడు. ముంబై ఎయిర్పోర్టులో దిగిన వ్యక్తిని సోదా చేయగా రూ 6.3 కోట్ల విలువైన బంగారం ఆయన బూట్ల అడుగున ఉన్నట్లు గుర్తించారు. సంబంధిత ఘటన వివచరాలను డైరెక్టరేట్ ఆప్ రెవెన్యూ ఇంటలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు ఆదివారం వెల్లడించారు. ఈ వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ క్రమంలో పలు కీలక విషయాలు వెలుగులోకి వచ్చాయి. నగల వ్యాపారి అయితే ఈ వ్యక్తి భారీ ఎత్తున బంగారం స్మగ్లింగ్కు పాల్పడే ఓ గ్యాంగ్లో చురుకైన వ్యక్తిగా ఉన్నట్లు నిర్ధారించారు. బ్యాంకాక్ నుంచి ఇక్కడి ఛత్రపతి శివాజీ మహారాజు ఇంటర్నేషనల్ ఎయిర్పోర్టుకు వచ్చినప్పుడు ప్రయాణికుడిని పట్టుకున్నారు.



## నేటి నుంచి ఎస్సి వర్గీకరణ అమలు

(మొదటి పేజీ తరువాయి)..

భారత సర్వోన్నత న్యాయస్థానం ఇచ్చిన చారిత్రాత్మకమైన తీర్పుతో రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి జస్టిస్ షమీమ్ అక్తర్ ఏకసభ్య కమిషన్ నియమించిన విషయాన్ని మంత్రి గుర్తుచేశారు. ఎస్సి ఉప కులాల సామాజిక, ఆర్థిక స్థితి గతులపై లోతుగా అధ్యయనం చేయడంతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా 8,600 పైగా వినతులు స్వకరించినట్లు ఆయన వివరించారు. ఎస్సి కులాల జనాభా ఆర్థిక, ఉద్యోగ, ఉపాధి, విద్యా అవకాశాలపై సమగ్రమైన సమాచారాన్ని తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో ఆ తరువాత క్రమంలో కొత్తగా ఏర్పడ్డ ప్రత్యేక తెలంగా రాష్ట్రంలో ఎస్సి వర్గీకరణ డిమాండ్ దశాబ్దాలుగా నానుతూ వచ్చిందన్నారు. సుదీర్ఘ కాలంగా చట్టసభలలో ప్రాతినిధ్యం వహించిన తాను ఈ అంశాన్ని 1999 ప్రాంతంనుండి ప్రతీ శాసనసభ సమావేశాలలో ప్రత్యక్షంగా చూశానని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సి వర్గీకరణకు చట్టబద్దత కల్పించి చిత్తశుద్ధిని చాటు కున్నామన్నారు. అందుకు అనుగుణంగానే తెలంగాణా శాసనసభలో వర్గీకరణను ఏకగ్రీవంగా ఆమోదించుకోవడంతో పాటు రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ఆమోదించిన విషయాన్ని ఆయన ఉటంకించారు. కమిషన్ ప్రతిపాదించిన క్రిమిలేయర్ ప్రతిపాదనను సైతం తిరస్కరించినట్లు ఆయన తేల్చి చెప్పారు. ఆర్థిక ప్రమాణాల ఆధారంగా ఉప కులాల హక్కులను హరిస్తే ఏర్పడబోయే పరిణామాలను గమనించి వర్గీకరణ ధర్మబద్ధంగా ఉండేలా తుది రూపు నిచ్చినట్లు ఆయన చెప్పారు. 2011 జనాభా లెక్కల ప్రకారం తెలంగాణాలో ఎస్సి ల జనాభా 17.5 శాతానికి చేరిందని 2026 జనాభా లెక్కలను పరిగణనలోకి తీసుకుని ప్రస్తుతం ఎస్సిలకు ఉన్న 15 శాతం రిజర్వేషన్లను పెంచే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం యోచన చేస్తుందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు.

## రేవంత్‌ను నమ్మి తెలంగాణ ఆగం

(మొదటి పేజీ తరువాయి)..

ఆశ చూపింద్రు. కల్యాణలక్ష్మి కింద కేసీఆర్ రూ.లక్ష ఇస్తే దానికి తులం బంగారం కలిపి ఇస్తామని చెప్పింద్రు. మేం రూ.10 వేల రైతుబంధు ఇస్తే వారు 15 వేలు ఇస్తమన్నరు. రెండు వేల పింఛన్‌ను నాలుగు వేలు చేస్తమన్నరు. ఇట్ల వాళ్లు చెప్పిన మయామాటలు నమ్మి ఇవాళ రాష్ట్రం మొత్తం బాధ పడుతున్న పరిస్థితి ఉన్నది' అంటూ దుయ్యబట్టారు. రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి తప్ప ఎవరూ సంతోషంగా లేరని, చివరికి ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా బాధపడుతున్నారని చెప్పారు. 'ఒక్కసారి మోసపోతే ఆది మోసగాడి తప్పు.. కానీ పదేపదే మోసపోతే అది ప్రజల తప్పు.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 16 నెలలవుతున్నా హైదరాబాద్‌లో ఒక్క అభివృద్ధి పనిని కూడా మొదలు పెట్టలేదు. తెలంగాణపై కేసీఆర్‌కు ఉన్న ప్రేమ ఢిల్లీ పార్టీలకు ఉంటదా? ఎట్లుండె తెలంగాణ ఎట్లయిందో ఒక్కసారి ఆలోచించాలె. జీహెచ్ఎంసీ ఎన్నికలే కాదు.. ఎమ్మెల్యే, ఎంపీ.. రాష్ట్రంలో ఏ ఎన్నిక వచ్చినా తెలంగాణకు శ్రీరామ రక్షలాంటి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరిచేందుకు ఏకోన్ముకంగా కదలాలె' అంటూ ప్రజలకు పిలుపునిచ్చారు. ఎన్నికలు ఏవైనా కాంగ్రెస్, బీజేపీలకు కర్రుకాల్చి వాత పెట్టాలని సూచించారు



## సిలికాన్ వాలీగా సైబరాబాద్

(మొదటి పేజీ తరువాయి)..






రియల్ ఎస్టేట్ రంగం మందగిస్తున్నట్లు జరుగుతున్న ప్రచారాన్ని ఆయన ప్రస్తావిస్తూ భవిష్యత్ పై ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. నిర్మాణ రంగంలో ఉన్న వారికి ప్రభుత్వ పరంగా ఆటంకాలు ఎదురైతే సత్వరమే పరిష్కరించేందుకు తాము ఎప్పుడూ ముందుంటామన్నారు. హైదరాబాద్ నుండి సైబరాబాద్ వరకు జరుగుతున్న అభివృద్ధిలో నిర్మాణ రంగంలో ఉన్న వారికి చేయూతనందించడమే ప్రభుత్వ సంకల్పమన్నారు. కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉండగా నిర్మాణరంగాన్ని ఎలా ప్రోత్సాహించిందో అన్నది జగద్విదితామేనన్నారు. హైదరాబాద్ లోని అంతర్జాతీయ రాజీవ్ గాంధీ విమానాశ్రయం మొదలుకుని ఔటర్ రింగ్ రోడ్, పి.వి నరసింహారావు ఎక్స్ ప్రెస్ హైవే, మెట్రో రైలు నెట్ వర్క్‌లతో పాటు మహానగర ప్రజల దాహార్తిని తీర్చేందుకు కృష్ణా,గోదావరి జలాశయాలను హైదరాబాద్‌కు తీసుకువచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వ హయంలోనే అన్నది విస్మరించ కూడదన్నారు. శరవేగంతో అభివృద్ధి చెందుతున్న మహానగరంలో అంతర్జాతీయ స్థాయిలో మౌలిక సదుపాయాల కల్పనకు కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఆధ్యాత్మిక సంస్కృతికి హైదరాబాద్ పెట్టింది పేరు అని, ఇక్కడ వ్యాపారాభివృద్ధికి ప్రపంచం నలుమూలల నుండి పారిశ్రామిక అభివృద్ధికి పెట్టుబడులు పెట్టేందుకు తరలివస్తున్న దృష్ట్యా శాంతిభద్రతలు పరిరక్షణతో పాటు సామాజిక సమతుల్యత దెబ్బ తినకుండా ఉండేందుకు ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకుంటుందన్నారు. మహానగరంలో ప్రజల దాహార్తిని తీర్చడానికి కృష్ణా, గోదావరి జలాలను రప్పించడానికి నిరంతరం శ్రమిస్తున్నామని, ఇక్కడ తాగునీటికి ఎటువంటి ఇబ్బంది ఉండబోదని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. అదే సమయంలో అమెజాన్, గూగుల్ వంటి అంతర్జాతీయ దిగ్గజాలు ఇక్కడ పెట్టుబడులు పెట్టడాన్ని స్వాగితిస్తున్నామని, పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ట్రాఫిక్ రద్దీ నియంత్రణ చర్యలకు ఉపక్రమించినట్లు ఆయన తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో పెట్టుబడుదారులను హైదరాబాద్ లో పెట్టుబడులు పెట్టించేందుకు ప్రభుత్వం అన్ని రకాలుగా వసతులు కల్పిస్తుందన్నారు. అందులో భాగంగానే భారతదేశంలోనే మొట్టమొదటి సారిగా రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన వృత్తి నైపుణ్య విశ్వవిద్యాలయాన్ని ఏర్పాటు చేయడంతో పాటు ఫ్యూచర్ సిటీ నిర్మాణానికి రూట్ మ్యాప్ రూపొందించామన్నారు. మూసీ నది పునరుద్ధరణ అంశాన్ని ఆయన ప్రస్తావిస్తూ లండన్ లోని థేమ్స్ ,పారిస్ లోని సైన్, సియోల్ లోని హాన్ నదిలా మరబోతుందన్నారు. ప్రాజెక్టు పూర్తి అయిన మీదట హైదరాబాద్ మహానగరం అంతర్జాతీయ ప్రమాణాలతో సరితూగే నగరంగా రూపొందుతుందన్నారు. అటువంటి హైదరాబాద్ నగరంలోని నిర్మాణరంగంలో ఉన్న వారికి ప్రభుత్వ పరంగా పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు ఉంటాయని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు.

## ఉత్కంఠ పోరులో ముంబై సూపర్ విక్టరీ




**ఢిల్లీ:** ఐపీఎల్-18లో ఓటమన్నదే లేకుండా సాగుతున్న ఢిల్లీ క్యాపిటల్స్‌కు సీజన్‌లో తొలి షాక్. ఆదివారం ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియం వేదికగా ముంబై ఇండియన్స్‌తో ఆద్యంతం ఉత్కంఠగా సాగిన హైస్కోరింగ్ థ్రిల్లర్‌లో ఆ జట్టు 12 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన ముంబై.. నిర్ణీత ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 205 పరుగులు చేసింది. తిలక్ వర్మ (33 బంతుల్లో 59, 6 ఫోర్లు, 3 సిక్సర్లు), రికెల్టన్ (41), సూర్యకుమార్ యాదవ్ (40) రాణించారు. ఛేదనలో ఢిల్లీ లక్ష్యానికి దగ్గరిదాకా వచ్చినా.. 19 ఓవర్లలో 195 పరుగుల వద్దే ఆగిపోయింది. కరుణ్ నాయర్ (40 బంతుల్లో 89, 12 ఫోర్లు, 5 సిక్సర్లు), పొరెల్ (25 బంతుల్లో 33) పోరాడినా ఆఖర్లో ముంబై బౌలర్లు రాణించడంతో క్యాపిటల్స్‌కు తొలి ఓటమి తప్పలేదు.

### వారెవ్వా కరుణ్

భారీ ఛేదనలో తొలి బంతికే మెక్‌గర్క్ డకౌట్‌గా వెనుదిరిగినా ముకేశ్ కుమార్ స్థానంలో ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన నాయర్.. బౌల్ట్ రెండో ఓవర్లో 3 బౌండరీలు బాది తన ఉద్దేశాన్ని ఘనంగా చాటాడు. బుమ్రా సైతం కరుణ్ బాదుడుకు బాధితుడిగా మిగిలాడు. బుమ్రా బౌలింగ్‌లో అతడు 4, 4, 6, 4, 6 బాది 22 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. ఏడేండ్ల తర్వాత ఐపీఎల్‌లో అతడికిదే తొలి అర్ధశతకం. అతడిని ఔట్ చేసేందుకు హార్దిక్ పదే పదే బౌలర్లను మార్చినా బంతిని అందుకున్న ప్రతి ఒక్కరూ కరుణ్ బాధితులుగానే మిగిలారు. అయితే శతకానికి సమీపిస్తున్న తరుణంలో శాంట్నర్ 12వ ఓవర్లో అతడు క్లీన్‌బౌల్డ్ అయ్యాడు. ఇక్కడే మ్యాచ్ ముంబై వైపు మలుపు తిరిగింది. రోహిత్ స్థానంలో ఇంప్యాక్ట్ ప్లేయర్‌గా వచ్చిన కర్ణ్ శర్మ.. పొరెల్, స్టబ్స్ (1), రాహుల్ (15)ను ఔట్ చేసి ముంబైని గెలుపు రేసులోకి తెచ్చాడు. ఆ తర్వాత ముంబై బౌలర్లు కట్టుదిట్టంగా బౌలింగ్ చేయడంతో ఢిల్లీకి తొలి ఓటమి ఎదురైంది.

### సమిష్టిగా బాదారు

గత మ్యాచ్‌లతో పోలిస్తే ముంబై బ్యాటర్లు సమిష్టిగానే రాణించారు. రోహిత్ (18) మరోసారి నిరాశపరిచినా రికెల్టన్‌తో కలిసి తొలి వికెట్‌కు 5 ఓవర్లలోనే 47 పరుగులు జోడించడంతో ముంబైకి శుభారంభమే లభించింది. దూకుడుగా ఆడిన రికెల్టన్‌ను కుల్‌దీప్ 8వ ఓవర్లో క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఈ క్రమంలో క్రీజులోకి వచ్చిన తిలక్‌తో కలిసి సూర్య ముంబైని నడిపించాడు. ఎదుర్కున్న తొలి బంతినే బౌండరీగా మలిచిన తిలక్.. క్రీజులో ఉన్నంతసేపు అదే జోరును కొనసాగించాడు. విప్రాజ్ 13వ ఓవర్లో 6,4 బాదిన సూర్య సైతం కుల్‌దీప్ 14వ ఓవర్లో స్టార్క్‌కు క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. ఆ వెంటనే హార్దిక్ (2) కూడా నిష్క్రమించినా అప్పటికే క్రీజులో కుదురుకున్న తిలక్.. నమన్ ధీర్ (38లి)తో కలిసి ముంబైకి భారీస్కోరును అందించాడు.